# మూల మలపుల్లో ఆటంకాలెన్నో...!

**ఇదీ నా అడ్డా.. తోపుడు బండ్లోళ్ళ జులుం ..**
**బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ దుస్థితి**



2లో

(పరకాల ప్రభాతవార్త) : అది పరకాల బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్. నాలుగు ప్రధాన రహదారులకు కేంద్ర బిందువు. ఆ ప్రాంతంలో బస్ స్టేషన్ కూడా ఉంది. ఆ నాలుగు రహదారుల్లో మూడు ప్రధాన రహదారులను వంద ఫీట్ల రోడ్లు విస్తరించారు.




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం ll నవంబర్ 2025 16 పేజీలు


# కోతల కోసం 'టై' అఫ్..



**సీసీఐ కేంద్రాలలో ఘరానా మోసం..!**

చిట్యాల, ప్రభాతవార్త : రైతన్నలు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి ఉత్పత్తులు అమ్ముకోవడంలో తీవ్ర కొర్రీలు పెడుతూ నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. కోతల కోసం సిసిఐ, మిల్లర్ల యజమానులు 'టై' అప్ అయి భారీగా కోతలు విధిస్తూ రైతన్నలను నిలువునా దోసేస్తున్నారని మండిపడుతున్నారు. తేమ, నాణ్యత సాకులతో క్వింటాల్ పత్తిలో 6 నుండి 12 కిలోల పత్తిని కోత విధిస్తున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధిక వర్షాల వల్ల పత్తి పంటలో దిగుబడి రాక పెట్టిన పెట్టుబడులు వచ్చే పరిస్థితులు లేవని రైతులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు.

- క్వింటాల్‌కి 6నుండి 12కిలోల పత్తి కోత...
- పత్తి రైతులను నిలువునా దోసేస్తున్న సీసీఐ అధికారులు, మిల్లర్ల యజమానులు.. తేమ, నాణ్యత సాకుతో కోతలు..
- కాళ్ళ వేళ్ళ పడుతున్న కనికరించడం లేదు...
- అధిక వర్షాలతో తగ్గిన దిగుబడులు..
- పెట్టుబడులు రాక కుదేలవుతున్న రైతులు..

2లో

## ఆధ్యాత్మికతతో పులకించిన
# కాళేశ్వర క్షేత్రం..

- కార్తీక మాసం 3వ సోమవారంతో భక్తుల ప్రత్యేక పూజలు
- ప్రత్యేకంగా నిలిచిన మహిళా భక్తుల లక్ష వత్తుల కార్యక్రమం
- ఆలయంలో ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన
- పూజా, లడ్డు ప్రసాదాలపై ఆలయ ఆదాయం రూ. 4,37,800



2లో

మహదేవపూర్, నవంబర్ 10, ప్రభాతవార్త : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర- ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక మాసం మూడవ సోమవారం ను పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముందుగా త్రివేణి సంఘమ గోదావరి నది వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించుకొని గోదావరి మాతకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

# శిఖం భూముల్లో పాగా

జిల్లా కేంద్రంలోని చెరువులు అన్యాక్రాంతం అవుతున్నాయి. శిఖం భూములు కబ్జా కోరల్లో చిక్కుకుంటు న్నాయి. పరిరక్షించాల్సిన అధికారులు తమకేంపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో రెచ్చిపోతున్న అక్రమార్కులు రెచ్చిపోతు ఒక్కొక్కటిగా చెరువులను చేరపడుతున్నారు. ప్రజల ఆస్తులను కాపాడాల్సిన ప్రజాప్రతినిధులే నీటి వనరులను కబ్జా చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. కబ్జా చేసిన శిఖం భూముల్లో వెంచర్లు వేసి సామాన్యులకు ప్రభుత్వ భూములను అంటగడుతున్నారు.

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త**

- జిల్లా కేంద్రంలో యథేచ్ఛగా చెరువుల కబ్జా
- కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో చెరువు శిఖం ఆక్రమణ
- శిఖం ఆక్రమించి ప్లాట్స్‌చేసి అమ్ముకున్న అక్రమార్కులు
- అక్రమార్కులకు రాజకీయ దన్ను....?
- ఆక్రమణలు తొలగించాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్
- చేతులు మారిన రూ.కోట్లు



2లో

జిల్లా కేంద్రంలోని గోరంట్లకుంట శిఖం భూమిలో 1.32 ఎకరాల భూమి కబ్జా అయ్యిందని సర్వే చేయించి తేల్చిన కలెక్టర్ ఆక్రమణలను తొలగించాలని ఆదేశించిన ఇప్పటివరకు రెవెన్యూ అధికారులకు అడుగు ముందుకు పడటం లేదు. జీవో నెం.188ను నిర్వీర్యం చేస్తున్న అధికారుల వ్యవహారశైలిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



# శిఖం భూమిలో పాగా

## జిల్లా కేంద్రంలో యేధేచ్చగా చెరువుల కబ్జా

## కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో చెరువు శిఖం ఆక్రమణ

## శిఖం ఆక్రమించి ప్లాట్స్ చేసి అమ్ముకున్న అక్రమార్కులు

## అక్రమార్కులకు రాజకీయ దన్ను....?

## ఆక్రమణలు తొలగించాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్

## చేతులు మారిన రూ.కోట్లు

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని చెరువులు అన్యాక్రాంతం అవుతున్నాయి. శిఖం భూములు కబ్జా కోరల్లో చిక్కుకుంటున్నాయి. పరిరక్షించాల్సిన అధికారులు తమకేంపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో రెచ్చిపోతున్న అక్రమార్కులు రెచ్చిపోతు ఒక్కొక్కటిగా చెరువులను చేరపడుతున్నారు. ప్రజల ఆస్తులను కాపాడాల్సిన ప్రజాప్రతినిధులే నీటి వనరులను కబ్జా చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపార? చేస్తున్నారు. కబ్జా చేసిన శిఖం భూముల్లో వెంచర్లు వేసి సామాన్యులకు ప్రభుత్వ భూములను అంటగడుతున్నారు. జిల్లా కేంద్రంలోని గోరంట్లకుంట శిఖం భూమిలో 1.32 ఎకరాల భూమి కబ్జా అయ్యిందని సర్వే చేయించి తేల్చిన కలెక్టర్ ఆక్రమణలను తొలగించాలని ఆదేశించిన ఇప్పటివరకు రెవెన్యూ అధికారులకు అడుగు ముందుకు పడటం లేదు. జీవో నెం.188ను నిర్వీర్యం చేస్తున్న అధికారుల వ్యవహారశైలిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో....

మంజూర్‌నగర్‌లోని సమీకృత కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలోని గోరంట్లకుంట శిఖం భూమిని అక్రమార్కులు చేరపట్టారు.చెరువు శిఖం భూమి ఉన్న సర్వే 209లోని 22.38 ఎకరాల భూమిలో 1.32 ఎకరాల భూమిని అప్పటి అధికారపార్టీ నేతలు కబ్జాచేసినట్లు ఆరోపణలున్నాయి. కబ్జా చేసిన శిఖం భూమిలో అప్పటి కౌన్సిలర్, ఆయన అనుచరులు వెంచర్ వేసి ఆ భూమిని సామాన్యులకు అంటగట్టారు. సర్వే 209 భూమిని పక్కనే ఉన్న సర్వే నెం 213గా నాలాకన్వర్షన్ చేసి వెచ్చించారు. గజం రూ.9వేల నుండి రూ.12వేల మధ్య అమ్ముకున్నట్లు సమాచారం. ఈ వెంచర్‌కు విద్యుత్‌శాఖ అధికారులు విద్యుత్ సరఫరా కుడా అందుబాటులోకి తేవడం గమనార్హం. విద్యుత్ గోరంట్ల కుంట కబ్జా వెనుక గతంలో జిల్లా కేంద్రంలో పనిచేసిన తహసీల్దార్‌గా పాత్ర ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. మాజీ కౌన్సిలర్ వద్ద అక్రమంగా భూమిని నలా చేసినందుకు రూ. కోట్లు చేతులు మారినట్లు ఆరోపణలున్నాయి. దీంతో పాటు మరో 1.35గుంటల భూమిని కబ్జాచేసి వ్యవసాయభూమిగా మార్చినట్లు ఆరోపణలున్నాయి.



నీటిపారుదలశాఖ అధికారుల ఎంట్రీతో వెలుగులోకి.....

గోరంట్లకుంట శిఖం భూముల్లో వెంచర్ ఏర్పాటుపై నీటిపారుదలశాఖ అధికారుల ఎంట్రీతో ఆక్రమణల వ్యవహారం బహిర్గతం అయ్యింది. నీటి పారుదల, రెవెన్యూ, సర్వేల్యాండ్ రికార్డ్స్,మునిసిపాలిటీ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి ఆక్రమణలు వాస్తవమే అని నిర్ధారించారు. దీంతో అక్రమణలపై అధికారులు కలెక్టర్‌కు నివేదిక అందించడం జరిగింది. 2024 జనవరి 29న అప్పటి కలెక్టర్‌భవేష్ మిశ్రాకు నీటిపారుదలశాఖ అధికారులు లేఖ రాయడం జరిగింది. ఆక్రమణలపై కలెక్టర్ ఎటు తేల్చకపోవడంతో 2024 ఏప్రిల్ 26న నీటిపారుదల అధికారులు చెరువు శిఖం కబ్జాపై హైకోర్టు మెట్లెక్కడం జరిగింది. శిఖం భూమిలో వెంచర్‌తో పాటు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్, వెంకటేశ్వర స్వామి ఆలయం, కాంప్లెక్స్ నిర్మాణాలు ఉండటం గమనార్హం.

### కలెక్టర్ ఆదేశించిన

గోరంట్ల కుంట శిఖం భూమిలో అక్రమంగా వెలిసిన వెంచర్‌తో పాటు ఇతర నిర్మాణాలను తొలగించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ 2024 సెప్టెంబరు 9న భూపాలపల్లి ఆర్డీఓను ఆదేశించడం జరిగింది. కలెక్టర్ ఆదేశాలు జారీ చేసి సంవత్సరం పూర్తి అయిన ఇప్పటి వరకు అక్రమాలపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకుంది శూన్యం. జీవో నెం 188 ప్రకారం ఆక్రమణలకు గురైన చెరువులు కుంటల్లోని నిర్మాణాలను తొలగించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులకే ఉంటుంది. ఆక్రమణలు తొలగించేందుకు అన్ని అధికారులు ఉన్నప్పటికి చర్యలు తీసుకోవడంలో రెవెన్యూ అధికారులు చేస్తున్న తత్సరంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గోరంట్లకుంట శిఖం కబ్జా చేసి వెంచర్ వేసిన అప్పటి బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు కాంగ్రెస్‌పార్టీ వంచన చేరడంతో చేసేదేలేక అధికారులు చూసుచూడనట్లు విమర్శలున్నాయి. కబ్జాదారులను హైడ్రాపేరిట హడలెత్తిస్తున్న కాంగ్రెస్‌పార్టీ ఇక్కడ మాత్రం వారికి అండగా ఉండటంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# ఆధ్యాత్మికతతో పులకించిన కాళేశ్వర క్షేత్రం..

## కార్తీక మాసం 3వ సోమవారంతో భక్తుల ప్రత్యేక పూజలు

## ప్రత్యేకంగా నిలిచిన మహిళా భక్తుల లక్ష వత్తుల కార్యక్రమం

## ఆలయంలో ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన

## పూజా, లడ్డు ప్రసాదాలపై ఆలయ ఆదాయం రూ.4,37,800/-

మహదేవపూర్, నవంబర్ 10, ప్రభాతవార్త : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక మాసం మూడవ సోమవారాన్ను పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముందుగా త్రివేణి సంఘమ గోదావరి నది వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించుకొని గోదావరి మాతకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారిని భక్తజనులు క్యూలైన్‌లో నిలుచుని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం శుభానంద దేవి పార్వతి అమ్మవారి ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు లక్షవత్తులను వెలిగించారు. సోమవారం భక్తుల రద్దీ అధికంగా ఉండడం వలన దేవాలయం ద్వారబంధనం చేపట్టలేదు. కార్తీక సోమవారం సందర్భంగా దేవాలయంలో కూచిపూడి నృత్యాలు ప్రదర్శించడంతో చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆలయం ఆవరణలో భక్తుల కోసం గట్టు ఆర్యాహి కృష్ణ(కే.శే. రాము శర్మ) పాల వితరణ చేశారు. కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా పూజా టికెట్లు, లడ్డు ప్రసాదాలపై ఆలయ ఆదాయం రూ.4,37,800/- ఆదాయం వచ్చినట్లు ఆలయ సిబ్బంది తెలిపారు.

# కోతల కోసం 'టై' అప్..

## సీసీఐ కేంద్రాలలో ఘరానా మోసం..!

## క్వింటాల్‌కి 6నుండి 12కిలోల పత్తి కోత...

## పత్తి రైతులను నిలువునా దోసేస్తున్న సీసీఐ అధికారులు, మిల్లర్ల యజమానులు.. తేమ, నాణ్యత సాకుతో కోతలు..

## కాళ్ళ వేళ్ళ పడుతున్న కనికరించడం లేదు...

## అధిక వర్షాలతో తగ్గిన దిగుబడులు..

## పెట్టుబడులు రాక కుదేలవుతున్న రైతులు..

చిట్యాల, ప్రభాతవార్త : సీసీఐ కేంద్రాలలో మద్దతు ధర కల్పిస్తామని, అనేక ఆంక్షలు నేపథ్యంలో కేంద్రానికి తెచ్చిన పత్తిని అనేక కొర్రీలు పెట్టి, విచ్చలవిడిగా కోతలు విధిస్తున్నట్లు రైతులు బోరు మంటున్నారు. వివరాల్లోకి వెళితే..మండలంలో 16 550 ఎకరాల్లో రైతులు పత్తి సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. జిల్లావ్యాప్తంగా కాటారం, భూపాలపల్లి, చిట్యాల మండలంలో శ్రీ బాలమురుగన్ కాటన్ జిన్నింగ్ ఇండస్ట్రీ, ఆంజనేయ ఆగ్రో ఇండస్ట్రీలు ఉన్నాయి. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 లుగా విభజించి సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. రైతులు తమ పత్తి ఉత్పత్తులను విక్రయించేందుకు పంటలను, వ్యవసాయ శాఖ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలి, అనంతరం కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవాలనే ఆంక్షలు విధించింది. అలాగే తేమశాతం 8 నుండి 12 శాతం లోపే ఉండాలని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆంక్షలు విధించింది. వీటన్నింటిని అధిగమించి, సీసీఐ కేంద్రానికి పత్తిని విక్రయించేందుకు వెళితే తేమ శాతం పేరుతో కోతలు విధిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని విమర్శిస్తున్నారు.మూలిగే నక్కపై తాటి పండు పడిన చందంగా తమ పరిస్థితి గోచరిస్తుందని రైతాంగం వాపోతున్నారు. సీసీఐ కేంద్రాలలో మద్దతు ధర లేకపోగా కోతలు విధించడం సరైంది కాదని రైతులు మండిపడుతున్నారు. వరుసగా కురిసిన వర్షాలు, తుఫానులకు పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దిగుబడులు రాక రైతన్నలు కుదేలయ్యారు. పెట్టిన పెట్టుబడులు రాకపోగా పైగా అప్పుల పాలైనట్లు వాపోతున్నారు. కోతలు తగ్గించాలని కాళ్ళ వేళ్ళ పడినప్పటికీ అధికారులు, మిల్లర్ల కనికరించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. కొ నబోతే కొరవి అమ్మబోతే అడవి అనే చందంగా తమ పరిస్థితి తయారైందని తలలు పట్టుకుంటున్నారు. పత్తి ఉత్పత్తులను రెండు పర్యాయాలు తీయ దంతోనే పత్తి పంటలు లూటీ పోయాయని రైతులు చెబుతున్నారు. ఉన్న పంటలు అమ్మేందుకు వెళితే కొనుగోలు కేంద్రాలలో చుక్కలు చూపిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి, కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. సీసీఐ కేంద్రాలలో పత్తి విక్రయాలలో జరుగుతున్న అక్రమ కోతలను అరికట్టి తమకు న్యాయం చేయాలని రైతులు వేడుకుంటున్నారు.



# మూల మలుపుల్లో ఆటంకాలెన్నో...! ..

## ఇదీ నా అడ్డా.. తోపుడు బండ్లోళ్ళ జులుం ..

## బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ దుస్థితి

(పరకాల ప్రభాతవార్త) : అది పరకాల బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్. నాలుగు ప్రధాన రహదారులకు కేంద్ర బిందువు. ఆ ప్రాంతంలో బస్ స్టేషన్ కూడా ఉంది. ఆ నాలుగు రహదారుల్లో మూడు ప్రధాన రహదారులను వంద ఫీట్ల రోడ్లు విస్తరించారు. అయినా వంద ఫీట్ల రోడ్డేమోగానీ అవి సింగిల్ రోడ్డు కన్నా ఆక్రమణకు గురయ్యాయి. అడ్డగోలుగా తోపుడు బండ్లు ఆ మూడు ప్రధాన రహదారుల్లో తమ అడ్డాలంటూ లక్షలాది రూపాయల వ్యాపారం చేస్తున్న వారి ముందు పెట్టుకొని ఇటు రహదారిని, అటు వ్యాపారులను పట్టి పీడిస్తున్నారు. ఇక్కడ అధికారులు ఉన్నా లేనట్టే అన్న చందంగా వేతనాలకే పరిమితం అయినారు. రహదారుల శాఖ, పురపాలక శాఖ, పోలీసు శాఖలు వేతనాలు తీసుకుంటున్నారంటే ప్రభుత్వం దృష్టిలో ఉన్నట్టే లెక్క. పరకాల నియోజకవర్గ కేంద్రానికి నాలుగు జంక్షన్ లు మంజూరు కాగా, వాటిలో మూడు పూర్తి నిర్మాణం చేశారు. నాలుగవది బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద జంక్షన్ నిర్మించాల్సి ఉండగా ఎన్నికల గ్రహణం వచ్చింది. ప్రభుత్వం మారింది. పరకాలకు దరిద్రంగా మారింది. దాంతో చౌరస్తా సెంటర్ వద్ద గల రహదారుల మూల మలుపుల్లో ఆటంకాలెన్నో జనాలను ఇబ్బందులకు గురిచేస్తున్న నివారణ చర్యలు శూన్యం.

పడమర వైపున హుజురాబాద్ రహదారి. సెంటర్ మూల మలుపు నుంచి రహదారి వెంట, తూర్పు వైపున రహదారిలో హన్మకొండ భూపాలపల్లి రోడ్డు ఇక్కడ కూడా ఆటంకాలెన్నో. దక్షి ణం వైపున అంబాల హన్మకొండ రహదారి ఇది కూడా మూలమలుపు నుంచి రహదారి వెంట అన్ని ఆటంకాలే. అంతా తోపుడు బండ్లమయం. ఉత్తరం వైపున పట్టణ ప్రధాన సిఎస్ఐ రహదారి ఉంటుంది. ఇది ఆవారాగాళ్లకు, వైట్ కాలర్ లకు, రౌడీ షీటర్‌లకు అడ్డా. ఆ మూల మలుపు వద్ద ఉన్న హోటళ్లు, షాపుల ముందు ద్విచక్ర వాహనాలు నిలిపి గంటల తరబడి వదిలేస్తారు. కొందరైతే ఇది నా అడ్డా అన్న తరహాలో దౌర్జన్యకరంగా నడిరోడ్డు మీదనే వాహనాలు నిలిపి బాతాఖానీ కొడుతుంటారు. అక్కడ ట్రాఫిక్ జామ్ అయినా హారన్ మోత మ్రోగిస్తున్నా జాన్ తానై అన్న తరహాలో జులుం చెలాయిస్తారు. కాగా బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద మూల మలుపుల చెంత ట్రాఫిక్ పోలీస్ ఉంటే తప్ప రద్దీని నివారించలేరన్నది ఇక్కడ సాక్షాత్కరిస్తోందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే అంబులెన్స్ వచ్చినా, స్కూల్ పిల్లల వాహనాలు వచ్చినా అడ్డుగా ఉన్న వాహనాలను మాత్రం తొలగించరు. కొందరైతే ఇతర గ్రామాలకు వెళ్లే ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు ఉదయాన్నే రోడ్డు పక్కన వాహనాలు నిలిపి, సాయంత్రం వచ్చి తీసుకుపోవడం గమనార్హం. ఖాళీ జాగా కనిపిస్తే చాలు అదే వారికి పార్కింగ్. ఈ దురహంకార పద్ధతిని మార్చేదెవరు? ఎవరూ రావాలి! అని జనం ప్రశ్నిస్తున్నారు.

### ఇక్కడ తోపుడు బండ్లోళ్ళదే రాజ్యం

పరకాలలో తోపుడు బండ్ల రాజ్యం. వారితో ఎవరైనా బేరం ఆడితే ఏనాడైనా కొన్న మొఖమేనా అని ఏకీ పారేయడం వారి రివాజు. నడిరోడ్డు మీద ఇంత తంతు కొనసాగుతున్న పురపాలకులు, పోలీసులు, ఆర్ అండ్ బి శాఖలు చోద్యం చూస్తున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు. పరకాల బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ నుంచి వెల్లంపల్లి, అంబాల,హన్మకొండ రహదారిలో అడ్డాలుగా పాత్ వే లను కబ్జా చేసి అడ్డాలు ఏర్పాటు చేసి అద్దెలకిచ్చామంటూ లక్షలాది రూపాయలు సంపాదించుకుంటున్నారు. అలాగే పరకాల హుజురాబాద్, పరకాల హన్మకొండ ప్రధాన రహదారుల్లోనూ తోపుడు బండ్ల పండ్ల వ్యాపారులదే రాజ్యం. ప్రభుత్వంతో చేయించుకోవడం ప్రజల హక్కు. అయితే అధికారులు కాలరాస్తున్నారనేది జనం వ్యాఖ్య.

### అడ్డా చూపించిన పెట్టరాయే!

జనాలకు ఆటంకం ఏర్పడుతోందని పశువుల సంత ప్రదేశం పండ్ల వ్యాపారులు తోపుడు బండ్లు పెట్టుకోవాలని గతంలో అధికారులు అడ్డా చూపించారు. అయినా ససేమేరా అంటూ యధాస్థానాలలోనే వ్యాపారులు కొనసాగిస్తున్నారు. గోమాంస విక్రయదారులను పట్టణంలో విక్రయాలు జరుపవద్దని అంటే వారు పట్టణ శివారులో మహ్మద్ ఖాసీం తోట సమీపంలో భూమి ఖరీదు చేసి విక్రయాలు జరుపుతున్నారని ప్రజలు చెబుతున్నారు. దీనిని బట్టి చూస్తుంటే ప్రధాన కూడళ్ళు రహదారులు తోపుడుబండ్ల వారి జాగిరేమో? అనిపిస్తోందని ప్రజలు అంటున్నారు.

### జంక్షన్ నిర్మాణం జరిగితే!?

బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద జంక్షన్ నిర్మాణం జరిగినట్లయితే రహదారి వెడల్పు అవుతుంది. అలాగే పాత్ వేల నిర్మాణం చేసినట్లయితే తోపుడు బండ్ల ఆకృత్యాలకు బ్రేకు పడినట్లవుతుంది. అప్పుడు బస్ స్టేషన్ జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదాలు జరగకుండా నియంత్రించవచ్చు. అలాగే చౌరస్తా సెంటర్ వద్ద అడ్డగోలుగా పెట్టే ఆటోలకు కూడా చెక్ పెట్టినట్లవుతుంది. నియంత్రించే అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్లనే తోపుడు బండ్లోళ్ళు, ఆటోలోళ్ళు బరితెగించి పోతున్నారని స్థానికులు ఈ సడించుకుంటున్నారు.

## జాతీయస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికైన ఆర్డీఎఫ్ విద్యార్థులు

**పర్వతగిరి, నవంబర్ 10, ప్రభాతవార్త**

నవంబర్ 9న టెల్లపూర్ హైదరాబాద్ లో జరిగిన సబ్ జూనియర్ స్టేట్ ఆర్చరీ మీట్‌లో ఆర్డీఎఫ్ ఆర్చరీ అకాడమీ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. ఇండియన్ రౌండ్ బాలుర విభాగంలో బి. వినయ్ 2వ స్థానం, పి. వినయ్ 3వ స్థానం సాధించగా బాలికల విభాగంలో బి. మనస 1వ



స్థానం గెలుచుకుంది. కాంపౌండ్ విభాగం బాలికల నుంచి ఎల్. దేవీలాల 2వ స్థానంలో నిలిచింది. ఈ నలుగురు విద్యార్థులు అరుణాచల్ ప్రదేశ్‌లో జరగబోయే సబ్ జూనియర్ నేషనల్స్ కు ఎంపికయ్యారు.వ ఈ సందర్భంగా, కళాశాల ప్రిన్సిపాల్ జనార్దన్ , కల్లెడ స్కూల్ హెడ్ మాస్టర్ శ్రీనివాస్ యాజమాన్యం అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జనార్దన్ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలలో కూడా మా విద్యార్థులు రాణించడం గర్వకారణం. కోచ్ భరత్ అంకితభావం, పిల్లల కృషి అభినందనీయమన్నారు. నేషనల్స్ లో కూడా వీరు అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. యాజమాన్యం, సిబ్బంది, దేశం తరఫున ఆడబోతున్న యువ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్పించాల్సిందే

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 10 ప్రభాతవార్త :**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి పురుడు పోసుకున్న కాకతీయ యూనివర్సిటీ గడ్డ మళ్లీ బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని, రాష్ట్రప్రభుత్వం విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా తీర్మానం చేసిన బీసీరిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్పించి బీసీలకు సత్వర న్యాయం చేయాలని, మేమేంతో మాకంతా వాటా అంటూ ధర్మంగా పోరాడుతున్న బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలంటే కేంద్ర ప్రభుత్వం వెంటనే రాజ్యాంగ సవరణ చేయాలని బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీలోని ఎస్డీ ఎల్సీ ప్రాంగణంలో బీసీ విద్యార్థి జేఏసీ కాకతీయ యూనివర్సిటీ చైర్మన్ ఆరేగంటి నాగరాజుగౌడ్ నేతృత్వంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ విద్యార్థులు ధర్మదీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా



అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ధర్మదీక్షను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించినప్పటి నుండి అన్ని రంగాల్లో వెనుకబడిన బీసీ కులస్తులకు రిజర్వేషన్లు లేని కారణంగా బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడి, అగ్రవర్ణ రాజకీయ పార్టీల జెండాలు మోసే కార్యకర్తలుగాను, ఓట్లు వేసే యంత్రాలుగాను మిగిలిపోయారన్నారు. కేయూ పాలకమండలి సభ్యులు, బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ చిర్ర రాజుగౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పంతానికిపోయి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును అడ్డుకొని బీసీలకు అన్యాయం చేయొద్దని, బీసీ రిజర్వేషన్లను కల్పిస్తే రాష్ట్ర ప్రభుత్వానికి పేరు వస్తుందని, బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో దోడ్డెపెల్లి రఘుపతి, బోనగాని యాదగిరి గౌడ్, దాడి మల్లయ్యయాదవ్, ప్రొఫెసర్లు సారంగపాణి, స్వర్ణలత, శ్రీనివాసరావు, ఆకుతోట శ్రీనివాస్, సంఘాని మల్లేశ్వర్, బీసీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణ యాదవ్, జనరల్ సెక్రటరీ ఎర్రబొజ్జు రమేష్, సంకినేని వెంకన్న, బీసీవిద్యార్థి నాయకులు సుమన్, అజయ్, గణేష్, రాజశేఖర్, రాజ్ కుమార్, నితిన్, సంజీవ్, రాజేష్, అనిల్, వినోద్, సాయి కృష్ణ, మహేష్, నాగరాజ్ యాదవ్, నాగరాజు పటేల్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## భర్త మందలించాడని భార్య ఆత్మహత్య

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :**

పిల్లల హోంవర్క్ చేయించలేదని నిపుణుతో భర్త మందలించాడని భార్య ఆత్మహత్య చేసుకున్నానని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు తెలిపారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెంకటాపూర్ మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన అటికే పరమేష్ తో అదే మండలంలోని



సింగరగుంటపల్లి గ్రామానికి చెందిన దివ్య 32 తో గత ఆరు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఈ క్రమంలో వారికి ఇద్దరు సాయి సిద్ధార్ద్ 5 సాయి మహిన్వ 3 పిల్లలు ఉన్నారు ఈ క్రమంలో ఆదివారం సెలవు దినం కావడంతో పిల్లలకు హోంవర్క్ చేయించలేదని భర్త పరమేష్ భార్య దివ్య ను మందలించాడు అవమానానికి గురైన దివ్య క్షణికావశంలో ఎలుకల మందు తాగడంతో గమనించిన కుటుంబ సభ్యులు దివ్య ను లుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మృతి చెందింది తండ్రి గోపు భద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చల్ల రాజు తెలిపారు

## 108 వాహనం ఆకస్మిక తనిఖీ

**పర్వతగిరి, నవంబర్ 10, ప్రభాతవవార్త**



పర్వతగిరి మండల కేంద్రంలోని 108 వాహనాన్ని సోమవారం వరంగల్ ఈఎంఈ భరత్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అంబులెన్సు లోని పరకరాలను, రిజిస్టర్లను పరిశీలించి సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. వారికీ తగిన సూచనలిచ్చారు. సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది ఎల్లపుడు అప్రమత్తంగా ఉండాలని సకాలంలో ప్రజలకు సేవలు అందించాలని, విధుల పట్ల అలసత్వం ప్రదర్శించవద్దని రోజువారీ సేవలు నిరంతరాయంగా అందించాలని ప్రజలు కూడా 108 అంబులెన్సు సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పైలట్ రమేష్, శ్యామ్ పాల్గొన్నారు.

## ఫార్మసీ కళాశాలలో ఓరియంటేషన్ ప్రోగ్రాం

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 10 ప్రభాతవార్త :**

తెలంగాణ మహిళా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఫార్మసి కళాశాల ఓరియంటేషన్ ప్రోగ్రాంకి ముఖ్యఅతిథిగా హాజరైన కేయూ ఫార్మసి కళాశాల డిన్ ఆచార్య గాదే సమ్మయ్య విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మొదటగా తెలంగాణ గవర్నమెంట్‌కు సోషల్ వెల్ఫేర్ మహిళా ఫార్మసీ కళాశాలను స్థాపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా చేరిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ ప్రసంగించారు. ఫార్మసి




పూర్తిచేసిన విద్యార్థిని విద్యార్థులకు క్లినికల్ రీసెర్చ్ ఆర్గనైజేషన్, రెగ్యులేటర్ అఫైర్స్, క్వాలిటీ అష్యూరెన్స్, సాస్, మ్యానుఫ్యాక్చరింగ్, ఆర్ అండ్ డి, ఫార్మసిస్ట్‌గా డ్రగ్ఇన్స్పెక్టర్, అనలిస్టు, పాలిటెక్నిక్ లెక్చరర్, గ్రూప్స్ సివిల్ సర్వీస్ వంటి వివిధ కోర్సులలో కూడా మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. ఫార్మసీ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని విద్యార్థిని విద్యార్థులు డాక్టర్‌కు పేషెంట్లకు, నర్సులకు, శానిటేషన్కు వారధిగా పని చేస్తారని, క్లినికల్ ఫార్మసిస్ట్ సేవలు భారతదేశానికి అవసరమని తెలిపారు. ఈ ఓరియెంటేషన్ ప్రోగ్రాంలో డాక్టర్ రవిబాలాజీ, ప్రిన్సిపాల్ డాక్టర్ హేమలత, డాక్టర్ కల్పన, డాక్టర్ అన్నపూర్ణ ఇతర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటా

### -డాక్టర్ కాళీ ప్రసాద్

**సంగెం,నవంబర్ 10,ప్రభాతవార్త**

మృతుల కుటుంబాలకు అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకులు పరకాల నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ పి.కాళీ ప్రసాద్ అన్నారు.ఇటీవల సంగెం మండల పరిధిలోని తీగరాజుపల్లి, సోమ్లా తండా, గాంధీనగర్,మొండ్రాయి,నార్లవాయి గ్రామాల్లో వివిధ అనారోగ్య కారణాలతో మృతి చెందిన కుటుంబాలను బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ కాళీ ప్రసాద్ పరామర్శించారు.తీగరాజుపల్లి గ్రామానికి చెందిన రంగారాజు సురేష్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా సోమ్లాతండా గ్రామానికి చెందిన గుగులోతు రవినాయక్ అనారోగ్యంతో మృతి చెందారు.అదేవిధిగా మొండ్రాయి ,నార్లవాయి,గాంధీనగర్ చెందిన మృతుల కుటుంబాలనకు ఆయన పరామర్శించి వారి కుటుంబాలకు సచేతన సహాయం అందజేశారు.ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ఆయన మనోధైర్యం కల్పిస్తూ వారికి అండగా ఉంటానిని నిరుపేద కుటుంబాల్లో ఎవరైనా అనారోగ్యాలకు గురి అయినచో అన్ని విధాలుగా వారికి సహాయ సహకారాలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంగెం మండల బిజెపి అధ్యక్షులు దానరోప్పుల చంద్రమౌళి, బిజెపి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి రహమాన్ తుల్లా, మాజీ ఎంపిటీసీలు రంగరాజు నరసింహస్వామి, యాదగిరి రావు మరియు నాయకులు జక్క చేరాలు, రంగరాజు కృష్ణ, రంగు



రామాస్వామి, హింగే మురళీ, గుగులోతు అనిల్ నాయక్, సోలాగుడి రామకృష్ణ, రంగరాజు భిక్షపతి, హిందే చిరంజీవి, రంగరాజు అనిల్, రంగరాజు శశీధర్ తదితరులు పాల్గొన్నారు.




## వ్యక్తి అదృశ్యం

**నర్మెట, నవంబరు 10 ప్రభాతవార్త :**

వ్యక్తి అదృష్టమైన సంఘటన నర్మెట మండలంలోని రామచంద్రు తండాలో ఆగస్టు నెలలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు తండాకు చెందిన లావుడియా (45) గత ఆగస్టు 23న కూలి పనులకు వెళ్లి వస్తానని కుటుంబ సభ్యులకు తెలిపివెళ్లి తిరిగి రాలేదని, గత మూడు నెలలుగా బంధువుల ఇల్లు, పలు గ్రామాలలో పర్యటించినా కుటుంబసభ్యులకు వివరాలు తెలియ రాలేదన్నారు. దీంతో తల్లి లావుడియా నాజీ ఫిర్యాదు మేరకు సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై నైనాల నగేష్ తెలిపారు. ఆచూకీ తెలిసినవారు పోలీస్‌స్టేషన్ నెంబర్ 87126 85204, కుటుంబ సభ్యుల నెంబర్ 96187 24392 / 70326 29210 లకు ఫోన్ చేసి వివరాలు అందించాల్సిందిగా ఎస్ఐ తెలిపారు.

## 10 క్వింటాళ్ళ నల్లబెల్లం పట్టివేత

### ఇద్దరిపై కేసు నమోదు రెండు బైక్స్ స్వాధీనం

**కేసముద్రం, నవంబర్ 10, ప్రభాతవా**

అక్రమంగా నిల్వ చేసి ఉంచిన 10 క్వింటాళ్ల నల్ల బెల్లంతో పాటు పటిక పట్టుకొని ఇద్దరు పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కేసముద్రం ఎస్ ఐ క్రాంతికిరణ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూర్ నుండి నల్లబెల్లం, పట్టికలను తెచ్చి ఒక దగ్గర డంప్ చేసి కేసముద్రం పరిది లోని ముత్యలమ్మ తండా , తవుర్య తండా లలో అమ్ము తున్నరనే సమాచారం తో దాడులు జరిపి పట్టుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అక్రమంగా తరలిస్తున్న బెల్లాన్ని, పటికను, నాటు సారాయిని, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇందుకు బాధ్యులైన ముత్యాలమ్మ తండాకు చెందిన మాలోత్ అశోక్, తావూరియా తండా శివారు చంద్రు తండా కు చెందిన గుగులోతు సురేష్ లను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. స్వాధీనం చేసుకున్న బెల్లం, పటిక విలువ రూ. 1.20 లక్షలు ఉంటుందని తెలిపారు. ఇకమీదట ఎవరైనా నల్ల బెల్లం, పటిక, నాటు సార ల వ్యాపారం చేస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ తెలిపారు. కాగా నల్ల బెల్లం పట్టుకున్న ఎస్ ఐ లు క్రాంతి కిరణ్ పి నరేష్ లతోపాటు వారి వెంట ఉన్న సిబ్బందిని కేసముద్రం సీఐ సత్యనారాయణ అభినందించారు.

## దొంగతనం కేసును చేదించిన పసర పోలీసులు

### ముగ్గురు నిందితుల అరెస్ట్, రూ.16 లక్షల సొత్తు రికవరీ

**గోవిందరావుపేట ప్రభాతవా**

ద్తొంగతనం కేసును పసర పోలీసులు (24 )గంటలలోనే చేదించారు. చోరీకి పాల్పడిన ముగ్గురు వ్యక్తుల నుండి 2లక్షల రూపాయల పదివేల రూపాయల నగదును (120) గ్రాముల బంగారం ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.పసర సి.ఐ. పత్తిపాక దయాకర్ తెలిపిన వివరాలు ఈనెల 8వ తేదీన రాత్రి బుస్సాపూర్ గ్రామానికి చెందిన పుల్యాల రజిని ఇంట్లో



దొంగతనం జరిగింది. నగదు బంగారం ఆభరణాలను,ఒక సెల్ ఫోన్ ను ఎత్తుకెళ్లారు. బాధితురాలు ఫిర్యాదుతో పసర ఎస్.ఐ. అచ్చ కమలాకర్ ఆధ్వర్యంలో పోలీసులు రంగంలోకి దిగి ప్రారంభించారు. బుస్సాపూర్ గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఈ దొంగతనంలో పాల్పడినట్లు తేలింది:కుక్కల రాజు, (సన్నాఫ్),వెంకన్న, కండెల పద్మ,( వైఫ్. ఆఫ్) కేశవులు,పెరుమాండ్ల భాగ్యలక్ష్మి మ్, (వైఫ్ ఆఫ్) దేవేందర్, సీసీఎస్ సిబ్బంది, క్లూస్ టీమ్ సహకారంతో,అరెస్టు చేసి దర్యాప్తు చేపట్టారు. సమర్ధవంతమైన విచారణ వలన దొంగలించిన బంగారు ఆభరణాలను స్వాధీరపరచుకున్నారు. నగదు రూ.2,10,000/, మొత్తం విలువ రూ.16,10,000/ను రికవరీ చేయడం జరిగింది.సీ.ఐ.దయాకర్ నిందితులను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.ఈ కేసును కేవలం 24 గంటల్లోపే చేదించిన పసర పోలీసు బృందంలోని పసర సీ.ఐ. పత్తిపాక దయాకర్, పసర ఎస్.ఐ. అచ్చ కమలాకర్, ఎస్. ఐ.సతీష్, ఎస్.ఐ.ఆంజనేయులు, ఏ.ఎస్.ఐ. కాంతారావులు, సిసిఎస్ సిబ్బంది, క్లూస్ టీమ్ లను ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ డా. శబరిష్, పి. ఐపీఎస్, ములుగు ఎస్డిపిఒ ఎన్. రవీందర్ అభినందించారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలి

-గ్రామీణ ప్రాంతాల వాస్తవ పరిస్థితులపై ప్రత్యక్ష అనుభవం అవసరం..

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




**ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** గ్రామ స్థాయి పరిపాలనా విధానాలు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో శిక్షణా సివిల్ సర్వీసెస్ అధికారులు, విద్యా, వైద్య, వ్యవసాయ, మహిళా, శిశు సంక్షేమ, వయోవృద్ధుల సంక్షేమ, డిఆర్డీఓ, ప్రణాళిక శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..సివిల్ సర్వీసెస్ శిక్షణా అధికారులు గ్రామీణ ప్రాంతాల వాస్తవ పరిస్థితులపై ప్రత్యక్ష అనుభవం అవసరమని, అందుకోసం ఫీల్డ్ లెవల్ ఫంక్షనరీలతో సమన్వయం, గ్రామాలలోని ప్రజలతో నేరుగా ఇంటరాక్షన్ జరగాలని సూచిం చారు. సేవలు, సంక్షేమ పథకాల అమలు, సమస్యల గుర్తింపు, తక్షణ పరిష్కారం పై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. పలిమెల, మహాముత్తారం మండలాల్లో అధికారులతో కలిసి ప్రాంతాలను సందర్శించి మహిళా సంఘాలు, రైతులు, యువతతో ఇంటరాక్షన్ కావాలని సూచించారు. పలిమెల, మహాముత్తారం మండలాలను నీతి ఆయోగ్ యాస్పిరేషన్ బ్లాకులుగా ప్రకటించిందని, ఐదు సెక్టారులుకు సంబంధించి 49 ఇండికేటర్లు, 81 పారామీటర్లు నిర్దేశించినట్లు తెలిపారు. జిల్లాలో 76 శాతం అడవులు విస్తరించి ఉన్నాయని వివరించారు. 12 మంది అధికారులు రెండు బృందాలుగా పలిమెల, మహాముత్తారం మండలంలో పర్యటన చేయనున్నారని, ఇట్టి పర్యటనకు సంబంధించి నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజల అబిప్రాయాలు, సమస్యలు, అవసరాలను తెలుసుకుని ఆచరణలోకి తీసుకువెళ్లే విధంగా యంత్రాంగానికి సూచనలు చేయాలని సూచించారు. అధికారుల పర్యటనకు స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సర్వీసెస్ అధికారులు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వైద్యాధికారి డా మధుసూదన్, డీఈఓ రాజేందర్, వ్యవసాయ అధికారి బాబూరావు, డిఆర్డీఓ బాలకృష్ణ, సీపీఓ బాబూరావు, సంక్షేమ అధికారిణీ మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణీ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి..

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

-జిల్లా ప్రజావాణీలో 41 మంది దరఖాస్తుల స్వీకరణ



**ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు పరిష్కార నిమిత్తం ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 41 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. సమస్యలను విని వెంటనే పరిష్కారం చూపించడం లక్ష్యంగా ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణికి వచ్చిన 41 మంది దరఖాస్తుదారులతో కలెక్టర్, మీ సమస్య చెప్పండని అడిగి తెలుసుకుని దరఖాస్తు పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులను సమయానికి పరిష్కరించడం అన్ని శాఖల బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా నమోదు చేసి, పరిష్కారం వరకు అధికారులు పర్యవేక్షించాలని, అవసరమైతే ఫీల్డ్ పరిశీలనలు కూడా చేయాలని సూచించారుఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

-సమిష్టిగా ఉండి..సమస్యలపై పోరాడాలి...

-జర్నలిస్టుల సంక్షేమమే టీడబ్ల్యూజేఎఫ్ ప్రధాన లక్ష్యం

-రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్



**భూపాలపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త** జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలని, సమిష్టిగా ఉండి సమస్యలపై పోరాడి ఇండ్ల స్థలాలు, ఇండ్లు సాధించుకోవాలనీ, జర్నలిస్టుల సంక్షేమమే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ప్రధాన లక్ష్యం అని ఆ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఎర్రం సతీష్ కుమార్ అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటేశ్వర్లు తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా జర్న లిస్టులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. జర్న లిస్టులకు జీతభత్యాలు లేకుండా 24 గంటలు నిద్రాహారాలు మాని ప్రజలకు ప్రభుత్వా నికి వారధిగా నిలుస్తూ పనిచేస్తున్నారన్నారు. జర్నలిస్టులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం లేదని , జర్నలిస్టు ఆరోగ్య భద్రత లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు మరణిస్తే వారి కుటుంబానికి మీడియా అకాడమీ నుండి కేవలం లక్ష రూపాయలు మాత్రమే అందించి చేతులు దులుపుకుంటున్నారని ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . మృతిచెందిన జర్నలిస్టు భార్యకు కేవలం 3వేల పెన్షన్ అందిస్తున్నారని ఇకనుండి 5వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు జారీ చేసిన హెల్త్ కార్డులు పనిచేయకుండా పోయాయని పని ఒత్తిడి వలన అనేక మంది జర్నలిస్టులు అనారోగ్యం పాలవుతురని తెలిపారు. జర్నలిస్టులతో పాటు వారి కుటుంబాల ఆరోగ్య పరిస్థితులు గాలిలో దీపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన జర్నలిస్టుల కు అక్రిడిటేషన్ కార్డ్స్ అందించటం లో ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. అర్హులైన జర్నలిస్టులకు నివేశ స్థలాలను సంబంధించి పాలసీ ప్రకటించి ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీడియా గడ్డు పరిస్థితులను అవగాహన చేసు కుంటూ ముందుకు వెళ్లాల్సిన బాధ్యత జర్నలిస్టు యూనియన్ల భుజస్కందాలపై ఉందన్నారు. జర్నలిస్టు సమస్యల సాధన కోసం యూని యన్లకు అతీతంగా పోరాడాల్సి న సమయం ఆసన్నమైందని, రానున్న రోజులలో మీడియా స్థితిగతులు మరింత జటిలంగా మారనున్నాయని తెలిపారు. జర్నలిస్టుల హక్కులు సాధించేవరకు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సభ్యులంతా సమన్వయం తో సమిష్టిగా ఉండాలని, జర్నలిస్టుల సమస్యలపై పోరాడాలని సూచించారు. జిల్లా కమిటీలలో ఉన్న బాధ్యులు, సభ్యులు యూనియన్ నియమ నిబంధనలకు లోబడి పని చేయాలని, అదే విధంగా బాధ్యతతో వ్యవహరించి స్థానిక జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించాలని సూచిం చారు. అందరూ ఐక్యతతో హక్కుల సాధనకు కృషి చేయాలని కోరారు. సమన్వయంతో పని చేసి సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూ జేఎఫ్ జిల్లా కార్యదర్శి గుజ్జ సారేశ్వరరావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు కొలుగూరి సంజీవరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతల కుమార్ యాదవ్, గాదె రమేష్, కోశాధికారి మండల రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు ములకల లక్ష్మారెడ్డి, కొండ్ర రమేష్, జాయింట్ సెక్రటరీలు తూటిచెర్ల దుర్గయ్య, సుంకరి శ్రీధర్, సామల ధనుంజయ, తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ప్రవీణ్ కుమార్, కార్యదర్శి బండి కమలాకర్, కోశాధికారి ఏనుగుల భాస్కర్, ఉపాధ్యక్షులు తిరుపతి, జిల్లా మీడియా కన్వీనర్ పుల్ల సృజన్, కార్యవర్గ సభ్యులు రహీం పాషా, నామాల రమేష్, మంద జోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.




# పరిసరాల పరిశుభ్రత పాటించాలి

-వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

-ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక

-దామరకుంట బాలికల హస్టల్‌లో ఆరోగ్య శిభిరం నిర్వాహణ



**కాటారం, నవంబర్ 10, ప్రభాతవార్త** కాటారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల దామరకుంట టిజిడబ్ల్యుఆర్ఈఎస్ గర్ల్స్ హాస్టల్స్ లలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శిభిరాలు నిర్వహించారు. ఈవైద్య ఆరోగ్య శిభిరంలో సికిల్ సేమియా, హెచ్‌బి పర్సంటేజ్ రక్త పరీక్షలు నిర్వహించారు. పిల్లలకు అన్ని రకాల వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పిల్లలకు వ్యక్తిగత ఆరోగ్య పరిశుభ్రత గురించి పర్సనల్ హైజిన్, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. హ్యాండ్ వాషింగ్‌పై అవగాహన కల్పించారు. వంటశాలలను, క్రీడా ప్రాంగణాలను, శానిటేషన్ పర్య వేక్షించారు. వాష్ రూమ్స్‌ను ఎప్పటికప్పుడు పరిశుభ్ర పరిచి ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేశారు. పిల్లలకు ఎప్పటికప్పుడు వేడిగా వండిన ఆహార పదార్థాలను భుజించడానికి ఇవ్వాలని తెలియజేశారు. వంట పాత్రలపై, తాగునీటి పాత్రలపై, వాడే నీటి పాత్రలపై ఎల్లప్పుడూ మూతలు పెట్టి ఉంచాలని తెలియజేశారు. ఈ ఆరోగ్య శిభిరంలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ ఎం.మౌనిక కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, మహిళా హెల్త్ అసిస్టెంట్ విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి, హెచ్ఎస్ యామిని, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

-మాల మహానాడు నియోజక వర్గ ఇంచార్జ్ కందుల రాజన్న

-కాటారంలో ఛలో ఢిల్లి ప్రతుల ఆవిష్కరణ..

**కాటారం, నవంబర్ 10, ప్రభాతవార్త** కాటారం మండలకేంద్రంలో జాతీయ మాల మహనాడు జిల్లా యూత్ అధ్యక్షులు చకినాల ప్రశాంత్ అధ్యర్యంలో నవంబర్ 26న డిల్లీలో జరిగే రాజ్యాంగ హక్కుల సాధన సభ యొక్క ఛలో ఢిల్లి పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంకు విచ్చేసిన జాతీయ మాల మహానాడు మంథని నియోజక వర్గ ఇంచార్జ కందుల రాజన్న మాట్లాడుతూ.. నవంబర్ 29న రాజ్యాంగం అమలైన రోజును పురస్కరించుకొని జాతీయ మాల మహనాడు జాతీయ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగే రాజ్యాంగ సభ హక్కుల గురించి సభ యొక్క ఉద్దేశమును రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవాలని, అదేవిధంగా వర్గీకరణ సవరించాలని జీవో 99 ద్వారా చేసిన రోస్టర్ పాయింట్ సవరించి 20వ రోస్టర్‌లో మాలలకు మాలోపు కులాలకు రెండు పాయింట్లు కేటాయించాలని ప్రభుత్వాలను జాతీయ మాలమహానాడు తరఫున హెచ్చరించడం జరిగుతుందన్నారు. ఈ ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క మాల అంబేద్కర్ అభిమానులు, రాజ్యాంగ అభిమానులు, రాజ్యాంగాన్ని అనుసరించు లబ్ధి పొందే ప్రతి కార్యకర్త, పార్టీలకతీతంగా ఈ యొక్క చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహముత్తారం బిజెపి మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణ చందర్, కాటారం మండల నాయకులు జక్కు మొగిలి, బోడ బాపు, మల్హర్ మండల నాయకులు గడ్డం ముత్తయ్య, వళ్ళెంకుంట గ్రామ కమిటీ అధ్యక్షులు వేల్పుల రవి, మేడ పోచం, కాల్వ కిష్టస్వామి, బొబ్బిలి వినోద్, జంజర్ల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



# కష్టజీవి పొన్నం సారయ్య ముదిరాజ్

నర్సంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త

పేద కుటుంబంలో జన్మించిన కష్టజీవి పొన్నం సారయ్య ముదిరాజ్ అని మెపాముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. నర్సంపేట మండలంలోని రాజపల్లె గ్రామానికి చెందిన లీనిశితి రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ తండ్రి పొన్నం సారయ్య ముదిరాజ్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఈ క్రమం లో సోమవారం లీనిశితి ఆధ్వర్యంలో నిర్వహించిన సంస్మరణ సభలో పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అధితిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన పున్నం సారయ్య ముదిరాజ్ వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకున్నాడని గుర్తు చేశారు. తనలాగే తన కుమారులు కష్టపడద్దు అనే ఉద్దేశంతో ఉన్నత విద్యావంతులను చేశాడని అన్నారు. ఈ క్రమంలోనే సారయ్య పెద్ద కుమారుడు పొన్నం రాజు ముదిరాజ్ విద్యాసంస్థ స్థాపించినట్లు ఈ సందర్భంగా దేవేందర్ తెలిపారు. మరువ కుమారుడు కృష్ణ ముదిరాజ్ లెక్చరర్ గా అనేక మంది విద్యార్థులను ఉన్నత మార్గంలో నడిపిస్తున్నాడని దేవేందర్ తెలిపారు. ఈ సందర్భంగా పున్నం సారయ్య ముదిరాజ్ చిత్రపటానికి మెపా రాష్ట్ర కమిటీ, వివిధ జిల్లా కమిటీల బాధ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్, వరంగల్ జిల్లా కార్యదర్శి పెండ్యాల కృష్ణ, ,హన్మకొండ జిల్లా అధ్యక్షులు పులి రాజేష్ ముదిరాజ్, ..ములుగు జిల్లా అధ్యక్షులు అచ్చునూరి కిషన్ , హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు మట్టపల్లి సాంబయ్య ,కార్యదర్శి కేశబోయిన కోటేశ్వర రావు,పల్లెబోయిన సూర్యప్రకాశ్ , 8 వ డివిజన్ కార్యదర్శి పులి మహేష్, ఎల్కతుర్తి మండల అధ్యక్షులు బోడ రంజిత్, వరంగల్ జిల్లా



నర్సంపేట పట్టణ అధ్యక్షులు నూనె రంజిత్, నర్సంపేట డివిజన్ అధ్యక్షులు పిట్టల కుమార్, దుగ్గొండి మండల గౌరవ అధ్యక్షుడు దండు రాజేందర్, ములుగు జిల్లా కార్యదర్శి కుక్కల నాగరాజు, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు భూమా నరేష్, గ్రామ పెద్దలు పొన్నం రమేష్ , గుళ్ళ సతీష్ ,మరియు గ్రామ కుల బంధువులు బుస నరసింహ రాములు,డా.కుమారస్వామి,ముత్యం భూములు, ముత్యం ఐలయ్య , రేగుల సుభాష్,రేగుల సదానందం,రేగుల భాను చందర్, పొన్నం సదానందం, ముత్యం అంజి,చొప్పరి రవీందర్,పొన్నం యాదగిరి,పొన్నం సంతోష్ , మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ బాధితులకు న్యాయం చేయాలి



నర్సంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త

వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందిన సిఎంఆర్ఎఫ్ బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్‌కు ఎబిఎస్ఎఫ్, ఎంఆర్‌పిఎస్, పిడిఎస్‌యు, బీఆర్ఎస్‌వి నాయకులు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై నర్సంపేట వివిధ హాస్పటల్లో అడ్మిషన్ పొంది ట్రీట్మెంట్ తీసుకోగా అట్టి బాధితులు గత తొమ్మిది నెలల నుండి సీఎంఆర్ఎఫ్ నిధులు దరఖాస్తు చేసుకోక సంబంధిత హాస్పటల్ రెన్యువల్ కాకపోవడంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులు రిజెక్ట్ కావడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి నర్సంపేట పట్టణంలోని అర్హత ఉన్న ప్రైవేట్ ఆస్పత్రులకు రెన్యువల్ కోసం అవకాశం కల్పించి బాధితులకు న్యాయం చేయాల్సిందిగా కలెక్టర్ కోరినట్లు తెలిపారు.

## ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ



నెక్కొండ, నవంబర్ 10, ప్రభాతవవార్త

మండల కేంద్రానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు అశోక్ ఇంటినిర్మాణానికి ముఖ్య అతిథిగా నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్‌లు సోమవారం భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సదానందం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెర బోయిన రమేష్, మైనార్టీ మండల కాంగ్రెస్ నాయకులు ఎండీ అన్వర్, మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు రామారపు రాము, బట్టు రాములు, బట్టు వెంకటేష్, వడ్డే సంతోష్, లైసెట్టి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నెక్కొండ, నవంబర్ 10, ప్రభాతవార్త

రైతఉలు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. సోమవారం

నెక్కొండ మండలంలోని గొట్లకొండలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ రైతుల కోసం అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెరబోయిన రమేష్, కునుసోత్ నైజాం, శంకర్ నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు రామారపు రాము, వడ్డే సంతోష్, లైసెట్టి వినయ్ తదితరులు పాల్గొన్నారు

## శిశువులకు ముురిపాలు త్రాగించాలి



దుగ్గొండి, నవంబర్ 10, ప్రభాతవార్త

పుట్టిన శిశువులకు ముురిపాలు త్రాగిస్తే ఆరోగ్యవంతంగా ఉంటారని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీస్త్రీలకు బీపీ, షుగర్ రక్తపూత పరీక్షలు చేశారు. గర్భిణీస్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే ప్రతి శిశువుల ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా, మందులు అందిస్తారన్నారు. గ్రామాల్లో సిబ్బంది గర్భిణీస్త్రీల నమోదు చేయాలన్నారు. బీపీ, షుగర్, క్యాన్సర్ వ్యాదులను నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామన్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సలోమి, స్టాఫ్ నర్సులు సబిత, జ్యోతి, సూపర్‌వైజర్ సంధ్యారాణి, ఎల్టీ స్వప్న, ఏఎన్ఎంలు సునిత, సరస్వతి, రజిత, ప్రభావతి, బుజ్జమ్మ, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అందెశ్రీ హఠాన్మరణంపై మంత్రి శ్రీధర్‌బాబు సంతాపం..

కాటారం, నవంబర్ 10, ప్రభాతవార్త

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ హఠాన్మరణం పట్ల రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజానికి, సాహితీ లోకానికి ఇది ఎప్పటికీ పూడ్చలేని లోటు అని పేర్కొన్నారు. మలిదశ ఉద్యమ కెరటమై, రాష్ట్ర సాధన ఆకాంక్షను కోట్లాది ప్రజల గుండెల్లో బలంగా నిలిపిన చారిత్రక గీతాన్ని అందించిన మహనీయుడు "అందెశ్రీ" అని కొనియాడారు. ఆయన కలం నుండి జాలువారిన ప్రతి పదం, తెలంగాణ చరిత్రకు నిలువెత్తు సాక్ష్యమన్నారు. ఆయన సాహితీ సంపద, ముఖ్యంగా "జయ జయహే తెలంగాణ" గీతం ఉన్నంత వరకు "అందెశ్రీ" మన గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోతారన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ప్రకటించారు.

## అందెశ్రీకి తెలంగాణ జనసమితి ఘన నివాళి



నర్సంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త

ప్రముఖ కవి రచయిత అందెశ్రీ మృతి పట్ల తెలంగాణ జన సమితి పార్టీ వరంగల్ జిల్లా కమిటీ అందె శ్రీ కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసింది. ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు షేక్ జావిద్ మాట్లాడుతూ ప్రత్యేక ఉద్యమంలో తన మాట పాటలతో అందెశ్రీ చేసిన కృషి మరువలేనిదని అన్నారు. మనిషిలో మానవత్వం కరువైపోయిందన్న గొప్ప కవి అందెశ్రీ అన్నారు. అంద శ్రీ రాసిన జయ జయహే తెలంగాణ గీతం రాష్ట్ర గీతంగా ప్రభుత్వం ఎన్నిక చేయడం ఆయనలో ఉన్న గొప్పతనం ఏమిటో తెలిసిపోయిందన్నారు. రాష్ట్రంలోని కవులను గాయకులను సాహితిలోకాన్ని వదిలి ఆకస్మికంగా అందెశ్రీ వెళ్ళిపోవడం బాధాకరం అన్నారు. అందె శ్రీ కుటుంబానికి తమ పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్, రాష్ట్ర నాయకులు గుంటి రామచందర్, బోనగాని రవీందర్ సోల్తి, సాయికుమార్, మహమ్మద్ సందాని పాల్గొన్నారు.

## భగవద్గీతపై ప్రచారం

నర్సంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త




త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక వరంగల్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవవారం నర్సంపేట పట్టణంలోని అంగడి రోడ్ , శివ నగర్‌లలో ప్రచార వాహనం ద్వారా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరికి భగవద్గీత సందేశం ఎంతో అవసరమని వ్యక్తియొక్క ఆధ్యాత్మిక, భక్తిభావాన్ని భగవద్గీత పెంపొందిస్తుందన్నారు. తద్వారా మానవ జీవనం సన్మార్గంలో కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక నర్సంపేట వరంగల్ కమిటీ అధ్యక్షులు, సభ్యులు ఓం ప్రకాష్ ఆచారి, కిరణ్ ఆచారి, రావణ్ ఆచారి, విక్రమ్, శశిరేఖ, ముని ప్రసాద్, రామ్, సుస్మిత లు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు..

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి

భూపాలపల్లి మంజునగర్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. శివ కేశవులకు ఇష్టమైన మాసం కార్తీక మాసం కావడంతో వెంకన్న ఆలయంకు భక్తులు పెద్ద మొత్తంలో తరలివస్తున్నారు. కార్తీకమాసం మూడవ సోమవారం భక్తులు ఆలయంలో పూజలు చేసేందుకు బారులు తీరారు.



స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ములుగు వార్త

# ధాన్యం కొనుగోలుపై కలెక్టర్లకు సూచనలు




**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త,** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి సోమవారం ధాన్యం, మొక్కజొన్న, సోయా, పత్తి కొనుగోళ్లపై అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లు, పౌర సరఫరాలు, వ్యవసాయ, సహకార, మార్కెట్, రవాణా శాఖలు, పౌర సరఫరాల సంస్థ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కార్యదర్శి స్టీఫెన్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. 8 లక్షల 54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిమంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 8,452 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఇప్పట వరకు 6,838 కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. మిగిలిన 1,614 కేంద్రాలను అత్యవసరంగా ప్రారంభించేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ఏడాది 8 లక్షల 54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసిందని పేర్కొన్నారు. రవాణా, గోదాముల నిర్వహణ, కార్మికుల లభ్యతలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పంట నష్టపోయిన రైతులకు అండగా నిలవాలి. వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ధాన్యం, పత్తి, మొక్కజొన్న, సోయాబీన్ పంటల కొనుగోలులో నవంబర్, డిసెంబర్ ముఖ్యమని రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు ప్రక్రియ జరగాలని స్పష్టం చేశారు. మొంథా తుఫాను ప్రభావంతో 1.10 లక్షల ఎకరాల్లో పంటలు నష్టపోయాయని, రైతులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో వారికి అన్ని విధాల అండగా నిలవాలని అధికారులను ఆదేశించారు. రైతుకు నష్టం లేకుండా, కొనుగోలు కేంద్రాల్లో తొందరగా, పారదర్శకంగా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కౌలు రైతులకు మ్యాపింగ్, ధృవీకరణ ప్రక్రియను వేగవంతం చేసి, క్లిష్టత లేకుండా సౌకర్యవంతంగా చేయాలని స్పష్టం చేశారు. తుఫానుకు తడిసిన పంటను కొనుగోలు చేయాలి. సీఎస్ రామ కృష్ణారావు. సీఎస్ రామ కృష్ణారావు మాట్లాడుతూ రైతు కష్టానికి ఫలితం వచ్చే సమయని ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా కొనుగోలు చేయాలని సూచిం చారు. చెల్లింపులు త్వరగా జరగడానికి వీలుగా తక్షణమే ట్యాబ్ ఎంట్రీలు చేయాలని ఆదేశించారు. తుఫానుకు తడిసిన పంటలు కొనుగోలు చేయా లన్నారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని రైతులు తేమ శాతం తగ్గించుకొని కొనుగోలు కేంద్రాలకు వెళితే ఇబ్బందులు ఎదురవకుండా ఉంటుందని తెలిపారు. తడిచిన కాటన్, సోయా కొనుగోలు చేయాలని సిసిఐ ని కోరుతామని తెలిపారు. రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా కొనుగోలు కేంద్రాలకు దగ్గరలో మిల్లులు మ్యాపింగ్ చేయాలనీ 48 గంటలలో రైతులకు డబ్బు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.పాల్గొన్నారు. కొనుగోలు ప్రక్రియని వేగవంతం చేయాలి. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, డిఆర్డిఓ శ్రీనివాస్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేనీ, డీఎం రాంపతి, జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు జరగాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** రైతులకు ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు జరగాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం ములుగు మార్కెట్ కమిటీ పరిధిలోని శ్రీ సాయి లక్ష్మీ నరసింహ కాటన్ జిన్నింగ్ మిల్ నందు, అన్నంపల్లి సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగం పైన ఉందని తెలుపుతూ జిన్నింగ్ మిల్లుల యజమానులు కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అన్నారు. ప్రస్తుత పత్తి కొనుగోలు సీజన్ కు సంబంధించిన ఏర్పాట్లు, రైతులకు సరైన ధర చెల్లింపు, కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాల ఏర్పాటు, తూకం చెల్లింపు ప్రక్రియల పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. మద్దతు ధరలకు కొనుగోళ్ల జరిగేలా చూడాలని, రైతులకు అన్ని సదుపాయాలు కల్పించాలని పత్తి కొనుగోళ్ల సీసీఐ ద్వారా మద్దతు ధరలకు పత్తి కొనుగోళ్ల సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడానికి సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, ఇతర అధికారుల మధ్య సమన్వయం అవసరమని సమస్యల పరిష్కారం సాంకేతిక లోపాలు, సమస్యలు వంటివి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పత్తి కొనుగోలు ప్రక్రియ ను రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, పారదర్శకంగా, వేగంగా జరిగేలా సంబంధిత శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే సీసీఐ అధికారులు మిల్లుల యజమానులు రైతులకు తగిన మద్దతు ధర చెల్లించడం, తేమ శాతం పరిశీలనలో నిబంధనలు పాటించడం, బరువు తూకం పట్ల సక్రమంగా వ్యవహరించాలని సూచించారు. రైతులు కిసాన్ కపాస్ ద్వారా స్లాట్ బుకింగ్ బుక్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సోనియా, ప్రజా ప్రతినిధులు, మిల్ అసోసియేషన్ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# మహిళ మావోయిస్టు లొంగుబాటు

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లా పోలీసులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం చేపట్టిన "పోరు కన్నా ఊరు మిన్న మన ఊరికి తిరిగి రండి" అనే అవగాహన కార్యక్రమం ప్రభావంతో పాటు, తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాస పథకాల గురించి తెలుసుకొని, మావోయిజాన్ని విడిచి ప్రశాంత జీవితం గడపాలనే ఉద్దేశంతో నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన ఒక మహిళా సభ్యురాలు సోమవారం ములుగు జిల్లా ఎస్పీ డా. శబరిష్ పి., ఐపీఎస్ సమక్షంలో జనజీవన స్రవంతిలో కలిసిందని పోలీసులు తెలిపారు. జనజీవన స్రవంతిలో కలిసిన ఆమెకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరెండర్ పాలసీలో భాగంగా 25వేలు పునరావాస ఆర్థిక సహాయాన్ని జిల్లా ఎస్పీ అందజేశారు. జనవరి 2025 నుండి ఇప్పటివరకు ములుగు జిల్లాలో మొత్తం 85 మంది మావోయిస్టు పార్టీ సభ్యులు స్వచ్ఛందంగా జనజీవన స్రవంతిలో కలిశారు. వీరందరికీ ప్రభుత్వం పునరావాస పథకం ప్రకారం అవసరమైన సదుపాయాలు కల్పించబడుతున్నాయని పోలీసులు తెలిపారు. మావోయిస్టు సంస్థ బలహీనపడుతున్న నేపథ్యంలో, క్రింది స్థాయి క్యాడర్లు నాయకత్వంపై అసంతృప్తితో రహస్య జీవితం వదిలి కుటుంబాలతో కలిసి శాంతియుత జీవితం ఎంచుకుంటున్నారని, తెలంగాణ ప్రభుత్వం దేశంలో అత్యుత్తమ సరెండర్ పాలసీని అమలు చేస్తూ, జనజీవన స్రవంతిలో కలిసిన వారికి నగదు రివార్డు, వైద్య సేవలు, పునరావాస సహాయం, సమాజంలో తిరిగి స్థిరపడటానికి పూర్తి మద్దతు అందించడం జరుగుతుందని అన్నారు. మావోయిస్టులను జనజీవన స్రవంతిలో కలవమంటూ వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్, వివిధ మాధ్యమాల ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టు సభ్యురాలు మడవి సోమీ(30), కొంద్రే గ్రామం, గోడెరాజు పోలీస్ స్టేషన్ పరిధి, సుక్మా జిల్లా, ఛత్తీస్ గఢ్ రాష్ట్రంకి చెందిన వ్యక్తి.



## ఉచిత చేప పిల్లల పంపిణీకి గ్రహణం

చేప పిల్లలు సరియైన సైజు లేని వైనం.

కొన్ని చేప పిల్లలను తిప్పి పంపిన మత్స్యకార సంఘ సభ్యులు.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** మల్లంపల్లి, ములుగు మండలాలలోని చెరువులు కుంటలకు 35 నుండి 40 మిల్లీమీటర్ల సైజు ఉచిత చేప పిల్లల పంపిణీ చేశారు. చేప పిల్లల సరఫరాదారులు మూడు డీసీఎం వాహనాలలో చేప పిల్లలను పంపించారు. వాటిలో మూడు రకాల బొచ్చే, రోహో, బంగారు తీగ, చేప పిల్లలు ఉన్నాయి. కానీ వాటి తగిన సైజు లేనందున తిరిగి పంపించుటకు నిర్ణయం తీసుకున్నారు. అప్పటికే సంఘ సభ్యులు వచ్చినందున వారికి చేప పిల్లల సైజు సరిగా లేనందున, చేప పిల్లలను తీసుకువచ్చిన వాహనాలలో చేప పిల్లలను తిప్పి పంపు దామని అన్నారు. ఈ విషయం సహకార సంఘం వారికి తెలిపితే, వారు చేప పిల్లలు ఎలా ఉన్నా పర్వాలేదు ఇప్పటికే ఆలస్యం అయినదని తమ ఇష్టపూర్వకంగా తీసుకోగలమని తెలిపారు. ఈ క్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారితో తమ ఇష్టా పూర్వకంగానే ఈ చేప పిల్లలు తీసుకుంటామని తెలిపారు. నాలుగు సంఘాలు ఒక గ్రామ పంచాయతీ వారు మొత్తం 25 చెరువులకు గాను 3,04,800 ఉచిత చేప పిల్లలు వారి పూర్తి అంగీకారంతో తీసుకొని వెళ్ళినారు. మిగిలిన చేప పిల్లలు, వాహనాలను జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వెనుకకు పంపించటం జరిగినది. మరల తిరిగి రెండు లేక మూడు రోజుల్లో సరైన సైజు చేప పిల్లల పంపిణీ చేస్తామని జిల్లా మత్స్య శాఖ అధికారి సల్మాన్ రాజుతెలిపారు.

## ప్రజావాణి ధరఖాస్తులను పరిష్కరించాలి.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్ లతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 61 దరఖాస్తులు వచ్చాయి. భూ సమస్యలు 07, గృహ నిర్మాణ శాఖకు 11, పెన్షన్ 10, ఉపాధి కల్పనకు 03, ఇతర ఇతర శాఖలకు సంబం ధించినవి 30 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ త్రాగునీటి సమస్య లు, సీజనల్ వ్యాధులు, పారిశుద్ధం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా కేంద్రంలో భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీని విజయవంతం చేయాలి



**మంగపేట నవంబర్ 10, ప్రభాతవార్త.**

మంగపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల అధ్యక్షులు యెంపెల్లి వీరాస్వామి ఆధ్వర్యంలో నవంబర్ 26 వ తారీకున ములుగు జిల్లా కేంద్రం లో జరిగే భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ సన్నాహా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు జన్ను రవి హాజరై మాట్లాడుతూ,భారత రాజ్యాంగం ప్రమాదం లో పడిందని, జస్టిస్ గావాయ్ పై దాడి, పేదవారిని ఓట్లు వేయొద్దని, దళితులపై దాడులు,ఎక్కువ అయ్యాయని కాబట్టి భారత రాజ్యాంగాన్ని పరిరక్షించే అన్ని రకాల శక్తులు,వివిధ రాజకీయ పార్టీలు, బీసీ, ఎస్, సీ ఎస్టీ సంఘాలు, వామ పక్ష,ప్రజా సంఘాలు, మహాత్మా జ్యోతి రావుపూలే, డా బి.ఆర్. అంబేద్కర్, కొమురం భీమ్ వారసులు, ఉద్యోగులు, విద్యార్థులు సకల జనులు ఈ ర్యాలీకి అధిక సంఖ్యలో హాజరై విజయ వంతం చేయగలరని తెలియజేయడం జరిగింది.అనంతరం భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి మంగపేట మండల ఇంచార్జీగా బసరికాని నాగార్జున ను నియమించారు.ఈ కార్యక్రమానికి అతిదులుగా భారత రాజ్యాంగం పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు ,నధునూరి రమేష్, జిల్లా నాయకులు అలవాలా రాజకుమార్, కర్నె రమేష్,భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి జిల్లా నాయకులు అంబేద్కర్ సంఘం మంగపేట మండల వ్యవస్థాపకులు పగిడి పల్లి వెంకటేశ్వర్లు, యెంపెల్లి సమ్మయ్య, అంబేద్కర్ విగ్రహ ధాత చెట్టుపల్లి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం జిల్లా నాయకులు ములకల వెంకటస్వామి,అంబేద్కర్ సంఘం సలహా దారులు పూజారి సురేంధర్ బాబు, అయ్యోరి యానయ్య, ముతినేని ఆదినారాయణ తెలంగాణ అంబేద్కర్ సంఘం ములుగు డివిజన్ అధ్యక్షులు బసరికాని హరికృష్ణ, బీ సీ సంఘం మండల అధ్యక్షులు కోడెల నరేష్, రాచకొండ సోమయ్య, తాటినేని హరికృష్ణ, కాటబోయిన నర్సింహారావు, ఆదివాసీ సంఘం జిల్లా నాయకులు నన్నే బోయిన సమ్మయ్య, కొమరం లక్ష్మిపతి,మాలమహానాడు నాయకులు మైప లాలయ్య, అంబేద్కర్ సంఘం మంగపేట మండల ప్రధాన కార్యదర్శి బోడ రామచంద్రం,చిందు హక్కుల జిల్లా అధ్యక్షులు గడ్డం చిరంజీవి, అంబేద్కర్ సంఘం మండల నాయకులు గాజర్ల రాజు, కష్ప ముకుందాం, జాడి సంబశివారవు, దాసరి ఎల్లన్న, గోమాస్ లక్ష్మి నారాయణ కమలాపురం గ్రామ అధ్యక్షులు దాసరి బుజ్జి, తిమ్మంపేట గ్రామ అధ్యక్షులు దుర్గం శివప్రసాద్, బోడ శివ, దుర్గం బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# అందెశ్రీ మృతి తీరని లోటు

-పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత

-తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత అందెశ్రీకి ఘన నివాళులు



**మహదేవపూర్, నవంబర్ 10, ప్రభాతవార్త** మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎంపిపిఎస్ మహాదేవపూర్-2 పాఠశాలలో భోజన విరామ సమయంలో డా.అందెశ్రీ(అందె ఎల్లయ్య) చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు తెలంగాణ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత మాట్లాడుతూ.. తెలంగాణ తెలుగు సాహిత్య ప్రపంచంలో ఒక చీకటి రోజుగా నిలిచిపోనుందని, డాక్టర్ అందెశ్రీ మృతి తీరని లోటని, తెలంగాణ తెలుగు సాహిత్యంలో ఎన్నో గేయాలను రచించిన గొప్ప కవిగా తాను రాసిన మాయమైపోతున్నాడమ్మా మనిషన్నవాడు నుండి మొదలెడితే నేటి తెలంగాణ ఉద్యమం కాలంలో ఉద్యమకారులను ఉగ్రూతలూగించిన జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం ఎంతోమంది తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమ స్పూర్తి నింపిందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. అందుకే డాక్టర్ అందెశ్రీ మరణించిన తెలంగాణ జాతి ఉన్నంతకాలం తాను స్థిరంగా ప్రజల నాలుకల యందు తెలంగాణ గేయంగా సజీవంగా తాను బ్రతికి ఉంటాడని, మరణించినా కూడా ఒక ధ్రువతారగా రాబోయే తరాలకు సాహిత్య వెలుగును విరజిమ్ముతూనే ఉంటాడని తన ప్రగాఢ సంతపాన్ని వ్యక్తం చేస్తూ అందెశ్రీ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్గి ఉండాలని, మనందరిలోనూ డాక్టర్ అందెశ్రీ ఉన్నారని, తన మనసులో అందెశ్రీ పట్ల ఉన్న గౌరవాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రత్న తిరుపతి, పిఆర్‌టియు తెలంగాణ మండల శాఖ అధ్యక్షులు ఎల్కటి శరత్, రామచంద్ర మూర్తి, సునీత, ఇతర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానం

**కాటారం, నవంబర్ 10, ప్రభాతవార్త**



కాటారం మండలకేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం తరపున మండ విద్యాధికారిణీ శ్రీదేవి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల సమక్షంలో మండలంలోని 12మంది ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు ప్రధానం చేసినట్లు సోమవారం తెలిపారు. మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులలో పాఠశాల యొక్క విద్యార్థుల సంఖ్యను పెంచిన ఉపాధ్యాయులను, అందరినీ కో-ఆర్డినేషన్ చేస్తున్న ప్రధానోపాధ్యాయులను, సమస్యలు పరిష్కరిస్తూ విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులను 12మందికి ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానం చేసినట్లు పేర్కొన్నారు. -ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై సన్మానింపబడ్డ వారిలో నస్తూర్‌పల్లి పాఠశాల నుండి కె.అశోక్ కుమార్, మద్దులపల్లి పాఠశాల నుండి రేపాల వేణుగోపాల్, చింతకాని పాఠశాల నుండి హెచ్.దేవ్, వీరాపూర్ నుండి కె.మోహన్, జాదరావుపేట నుండి జె.అనిల్ కుమార్, దేవరాంపల్లి నుండి ఎ.భోజ్యా నాయక్, బూడిదపల్లి నుండి ఎం.రఘునందన్, దేవరాంపల్లి నుండి టి.సంపత్, దామెరకుంట నుండి పి.భగవన్ రెడ్డి, దంతలపల్లి నుండి నరివెద్ది సత్యనారాయణ, ఎమ్మార్పీ కాటారం సీసీ సిరిసిల్ల వరప్రసాద్, కాటారం కేజీబివి పిఈటి ఆర్.రాజేశ్వరిలు ఉన్నారు. కార్యక్రమంలో కాటారం జడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సోమలింగం, జడ్పీహెచ్ఎస్ ధన్వాడ సునీల్, చింతకాని జడ్పీహెచ్ఎస్ ఎస్.శైలజ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, సుదర్శన్, సురేష్ తదితరులు ఉన్నారు.

# యువజన కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

-మహముత్తారం గ్రామ శాఖ అధ్యక్షునిగా మాడం ప్రసాద్

**మహముత్తారం, నవంబర్ 10, ప్రభాతవార్త** రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాటోత్ వంశీరాజ్ ఆధ్వర్యంలో మహముత్తారం మండల కేంద్రంలో మహముత్తారం గ్రామశాఖ నూతన కమిటీనీ ఎన్నుకున్నట్లు ప్రకటించారు. గ్రామ శాఖ అధ్యక్షునిగా మాడం ప్రసాద్,ఉపాధ్యక్షులుగా బోడ సాగర్, ప్రధాన కార్యదర్శిగా చిడం పైడి, కార్యదర్శిగా చీటూరి కౌశిక్, కోశాధికారిగా ఎండి.సలీం, అధికార ప్రతినిధిగా మంతెన వెంకటేష్, ప్రచార కమిటీ కన్వీనర్‌గా గుండు రాజేందర్‌ను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సరస్వతి పుష్కరాల ఉత్సవ కమిటీ డైరెక్టర్ ముక్కెర రాజమల్లు గౌడ్, కో-ఆప్షన్ మెంబర్ నజీర్ ఖాన్, గ్రామ శాఖ అధ్యక్షులు లింగమళ్ల రాజయ్య, పోలంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రాంనేని వెంకటరాజం, మాజీ ఉప సర్పంచ్ వేముల మధుకర్, మహాముత్తారం టౌన్ యూత్ అధ్యక్షుడు తాళ్లపల్లి సుధాకర్ గౌడ్, సీనియర్ నాయకులు గుంపుల రామయ్య, కొండగొర్ల బాపు, జాడిబాపు, బౌతుబాపు, జోడ రామకృష్ణ, చీటూరి అశోక్, దాసరి రవి, రాధారపు పోశయ్య, లింగమళ్ల మల్లేష్, లింగమళ్ళ రాజు, యువజన కాంగ్రెస్ నాయకులు, కలవచర్ల రజాకర్, గుంపుల వెంకటేష్, ఆలోత్ రూబీన్ నాయక్, హట్కర్ రాకేష్, కొండగొర్ల అశోక్, మారూపాక రాజేంద్రప్రసాద్, చేనాపూరి రాజు, పుట్టల దేవేందర్, కొండ నితిన్, గడ్డం రాజేష్, కొండ సుమన్, ఎండి.నియాజ్, రాంనేని కృష్ణంరాజు, పోలం సదానందం, మంతెన లవ కుమార్, దాసరి విష్ణు, రేవల్లి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



# ఏటూర్‌నాగారం వార్త

# జిల్లా స్థాయి వ్యాసరచన క్విజ్ పోటీల నిర్వహణ

**ప్రభాతవార్త ఏటూరునాగారం నవంబర్ 10:**



స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలోటీ శాట్ మరియు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల మేధోశక్తి ,సృజనాత్మకతను, ప్రతిభను ప్రదర్శించడానికి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం,విద్యార్థులు చురుకుగా పాల్గొనడం చాలా సంతోషం అని అన్నారు . అలాగే విద్యార్థులు ఇలాంటి ఏ పోటీలలో అయినా పాల్గొనే అవకాశం వస్తే వదులు కోవద్దు అని, అందరికి బహుమతులు రాకపోయినా స్పూర్తి గా తీసుకోవాలని సూచించారు .వ్యాస రచన పోటీలలో మొదటి స్థానం లో జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన పదవతరగతి విద్యార్థినీ, కే. క్రిష్ణ,ఉపన్యాస పోటీలలో వాజేడు జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన సి.హేచ్ మహేష్, క్విజ్ పోటీలలో ఏటూరునాగారం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన బోడ సహస్ర లక్ష్మి విజేతలుగా నిలువడం జరిగిందన్నారు. వీరు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పీఆర్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కోకిల శ్రీరంగం టీఎస్ యుటీ ఎఫ్ జిల్లా అధ్యక్షులు పోడెం సమ్మయ్య, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు, ఉపాధ్యాయులు ఎస్. పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# ములుగుపల్లిలో సివిల్ సర్వీసెస్ శిక్షణా అధికారుల పర్యటన

**మహముత్తారం, నవంబర్ 10, ప్రభాతవార్త**



మహముత్తారం మండలంలోని ములుగుపల్లి గ్రామంలో సివిల్ సర్వీసెస్ శిక్షణా అధికారులు సోమవారం పర్యటించారు. ఈసందర్భంగా మండల అధికారులు సివిల్ సర్వీసెస్ శిక్షణా అధికారుల బృందమైన అనురాగ్ రంజన్ వటాస్, రాజ్ క్రిష్ణ ఝా, విపాశాయన తన్వాస్, క్రిష్ట సి, విశేష్ సింగ్, తూషర్ సింగ్‌లకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎల్.విజయలక్ష్మి, ఎంపీడీఓ నిశాంత్, తహశీల్దార్ దండు శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారిణీ అనూష, ఏపీఓ కుమార స్వామి, ఏపిఎం వనిత, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు దీప్తి, పశువైద్యాధికారి భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ హనుమకొండలో ప్రారంభం

జేఎన్ఎస్ స్టేడియంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జెండా ఊపి ర్యాలీకి శ్రీకారం

***నవంబర్ 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :***

డీడీజీ (స్టేట్స్), జోనల్ రిక్రూటింగ్ ఆఫీస్, చెన్నై మరియు డైరెక్టర్ రిక్రూటింగ్, ఏఆర్ఓ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ సోమవారం ఉదయం హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో (జేఎన్ఎస్) ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సుమారు ఉదయం 2:30 గంటలకు సైన్యాధికారుల సమక్షంలో ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమం అనంతరం ఆదిలాబాద్ మరియు వనపర్తి జిల్లాల అభ్యర్థులకు రన్నింగ్ పోటీలు నిర్వహించారు. ఈ రెండు జిల్లాల నుండి 794 మంది వ్రాత పరీక్షలో అర్హత సాధించగా, 624 మంది హాజరై హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో ఫిజికల్ ఫిట్నెస్ మరియు ఇతర పరీక్షల్లో పాల్గొన్నారు. సైన్యాధికారుల ప్రకారం, తెలంగాణ



రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల అభ్యర్థులు ఇప్పటికే వ్రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, నవంబర్ 10 నుండి 22 వరకు ఫిజికల్, ఫిట్నెస్ మరియు మెడికల్ పరీక్షలను హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో ఎదుర్కొనున్నారు. ఈ కార్యక్రమానికి సైన్యాధికారులు, జిల్లా యువజన మరియు క్రీడా అధికారి అశోక్ కుమార్ గుగులోతు మరియు ఇతర గణ్యులు హాజరయ్యారు.

## బీసీ డిక్లరేషన్ అమలు చేయాల్సిందే

జేఏసీ మండల కోఆర్డినేటర్ చుక్క రత్నాకర్



***పరకాల నవంబర్ 10 (ప్రభాత వార్త)***

ఎన్నికల సమయంలో కామారెడ్డి కేంద్రంగా ప్రకటన చేసిన బీసీ డిక్లరేషన్ అమలు చేయాల్సిందేననిబీసీ, ఎస్సి, ఎస్టీ జేఏసీ మండల కోఆర్డినేటర్ చుక్క రత్నాకర్ అన్నారు. 42శాతం రిజర్వేషన్ సాధనలో భాగంగా కామారెడ్డి పట్టణంలో ఈనెల 15న నిర్వహించనున్న బీసీ ఆక్రోశ సభ గోడ పత్రికను సోమవారం పరకాల పట్టణంలోని అమర దామంలో మండల అధ్యకుడు బొచ్చు నాగరాజు అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ 23 శాతం నుంచి 42 శాతానికి పెంచుతామని, విద్య, ఉద్యోగాలలో 42 శాతం ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అలాగే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి బీసీల అభివృద్ధి కోసం ఏడాదికి 20వేల కోట్లు ఖర్చు చేస్తామని.. ఒక్కో మండలంలో గురుకుల పాఠశాల ఏర్పాటు చేసి నవోదయ స్టాండెడ్‌లో విద్య అందిస్తామని చెప్పారన్నారు. జిల్లాకు ఒక బీసీ కళాశాల ఏర్పాటు చేస్తామని, కులవృత్తులు, కుల సంఘాలకు చేయూతనిస్తామని హామీ ఇచ్చి మరిచారన్నారు. తమిళనాడు తరహాలో తెలంగాణలో కూడా రిజర్వేషన్ పెంచుకోవడానికి చట్టాన్ని రాసి ఇస్తే దానిని చూడలేదన్నారు. పంచాయతీరాజ్ చట్టం సవరణ చేస్తూ ఇచ్చిన జీవోలను సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా ఉన్నాయని స్టే ఇస్తే సుప్రీంకు వెళ్లారని తెలిపారు. దీనికి 9వ షెడ్యూల్ చేర్చడమే పరిష్కార మార్గమని బీసీలను చైతన్యం చేయడం కోసం సభలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బొచ్చు హరీష్, కృష్ణ మహారాజ్, తిరుపతి, బాలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

***పరకాల నవంబర్ 10 (ప్రభాత వార్త)***

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతోందని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు మండలం కొత్తగట్టు, గుడెప్పాడ్, హౌస్ బుజుర్గ్, కటాక్షపూర్, నీరుకుల్లా, పెంచికలపేట, కామారం, ఆత్మకూరు, అగ్రం పహాడ్, చౌళ్ళపల్లి గ్రామాలలో 1 కోటి 60 లక్షలతో చేపట్టిన సి ఆర్ ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీలలో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులకు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం కొత్తగట్టు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే మలకపేట గ్రామ శివారులోని వాగును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి గ్రామానికి నాణ్యత మైన సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాలకు నిజమైన అభివృద్ధి మహర్దశను చేరుకుంటుందని అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పరకాల డైరీ ని ఏర్పాటు చేయబోతున్నామన్నారు. కాంగ్రెస్



ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి ్ర గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి ్ర, తదితర సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామనితెలిపారు. అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం అగ్రంపహాడ్ జాతర కమిటీ చైర్మన్ శీలం రమేష్ ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లె దవాఖాన ఉద్యోగులు వేతనాలు చెల్లించా

***ధర్మసాగర్ నవంబర్ 10 (ప్రభాత వార్త)***

:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో సోమవారం సిబ్బంది నల్ల రిబ్బన్లు ధరించి మధ్యాహ్నం లంచ్ అవర్ లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పెద్ద పెండ్యాల వైద్యాధికారి డాక్టర్ పుట్ట మహేందర్ రావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు గత 2 నెలల వేతనాలు (సెప్టెంబర్, అక్టోబర్) వేతనాలు చెల్లించకపోవడంతో ఉద్యోగులు పస్తులు ఉంటూ కుటుంబాన్ని పోషించుకోలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల లాగానే వీరికి కూడా ప్రతినెలా 1వ తేదీన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. చెల్లించని పక్షాన ఈ నెల 17 నవంబర్ 2025 సోమవారం రోజున ఉదయం 11 గంటలకు హైదరాబాద్ కమీషనర్ కార్యాలయం హైదరాబాద్ కోటి వద్ద మహాధర్నా చేస్తామని ప్రభుత్వాన్నీ హెచ్చరించారు. పల్లె దవాఖాన కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరు పేద మధ్య తరగతి చెందినవారనీ ప్రతి నెలా 1వ తేదీన జీతం అందితే తప్ప వారి కుటుంబాలు నడవని పరిస్థితి ఉందని గత 2 నెలలు గా జీతాలు అందకపోవటంతో ఉద్యోగులు పరిస్థితి దయానీయంగా ఉన్నది. ఇంటి కిరాయిలు, పిల్లల ఫీజులు కుటుంబ పోషణ కష్టంగా ఉన్నదని ఇట్టి విషయమై గతంలో అనేక సందర్భాలలో జిల్లా స్థాయి అధికారులకు వినతులు ఇవ్వటం జరిగిందనీ కాని నేటి వరకు కూడా జీతాలు అందలేదనీ పై సమస్యలు వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నామనీ సహృదయముతో అలకించి మా సమస్య పరిష్కారానికి తగు చర్యలు



తీసుకోగలరని ప్రభుత్వాన్ని కోరుతున్నామనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఏ.ఎన్.ఎమ్. రజిత ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ప్రకాష్

నవంబర్ 10 కాజిపేట్ మండల్ (ప్రభాత వార్త)అందెశ్రీకి నిజమైన నివాళి కాజీపేట: మాయమైపోతున్నాడమ్మా మనిషన్నవాడు అని పాట వ్రాసిన ప్రజా కవి అంద శ్రీ మరణించిన రోజున మానవత్వం పరిమళించింది నగరానికి చెందిన సామాజిక కార్యకర్త ,పర్యావరణ ఉద్యమకారుడు ప్రకాష్, సుమారు ఆరు నెలల క్రితం తప్పిపోయిన తన చిన్ననాటి మిత్రుడు నటరాజును కాకతీయ యూనివర్సిటీ భీమవరం ప్రాంతంలో సంచరిస్తున్నట్లు తెలుసుకొని సోమవారం ఉదయం కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ వద్ద కనపడడంతో అక్కడి నుండి కాజిపేట్ పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లి ఎస్సై.లవన్ ఆధ్వర్యంలో (హౌస్ ఆఫ్ జై) ప్రతినిధి సునద్ కి అప్పగించారు రుద్రోజు నటరాజ్ మంగపేట మండలం బిల్ట్ కమలాపురానికి చెందిన వాస్తవ్యుడు ఎస్సై.లవన్, నటరాజ్ తో మాట్లాడిన తర్వాత (హౌస్ ఆఫ్ జై)ప్రతినిధితో జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు




## ప్రయాణికులకు ఆర్టీసీ శుభవార్త

శ్రీశైలం, తిరుపతి లకు ఏసీ రాజధాని బస్సులు ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

***నవంబర్ 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :***



అత్యంత పవిత్రమైనటువంటి పుణ్యక్షేత్రాలు తిరుపతి మరియు శ్రీశైలం లకు హనుమకొండ నుండి తేదీ 14 నవంబర్ 2025 నుండి ప్రతిరోజు ఏసీ రాజధాని బస్సులు టీ జి ఎస్ ఆర్ టి సి వరంగల్ 1 డిపో నుండి ప్రారంభం కానున్నాయి అని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఒక ప్రకటనలో తెలియజేశారు. హనుమకొండ నుండి శ్రీశైలం కు ఉదయం 9 గంటలకు బయలుదేరి సాయంత్రం 6 గంటలకు చేరుకుంటుంది. అలాగే హనుమకొండ నుండి తిరుపతికి ఉదయం 8 గంటల 40 నిమిషములకు బయలుదేరి రాత్రి 11 గంటల 10 నిమిషములకు చేరుకుంటుంది. ఈ అవకాశాన్ని ప్రయాణికులందరూ సద్వినియోగం చేసుకొని సురక్షి తముగా సుఖవంతముగా శుభప్రదముగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసి ఆ దేవ, దేవుల్లను దర్శనం చేసుకుని క్షేమంగా తిరిగి రాగలరని ఆర్టీసీ వరంగల్ రీజనల్ మేనేజర్ డి విజయభాను ఒక ప్రకటనలో ప్రజలను కోరారు.

## రైతు విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వరరావు

***పరకాల నవంబర్ 10 (ప్రభాత వార్త)***



కార్తీకమాస వన భోజనాలు ఐక్యతకు ప్రతీకలని రైతు విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వరరావు అన్నారు. పట్టణంలోని మల్లక్కపేట శివారులో పరకాల మండల అధ్యక్షుడు ఏడ్డె రమేష్ అధ్యక్షతన నిర్వహించిన పరకాల, నడికూడ మండలాల అరె కుల సంఘం కార్తీక మాస వనభోజనాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన కార్తీకమాసంలో వన భోజనాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. దేశసంస్కృతి ,సంప్రదాయాలను, హైందవ ధర్మ మార్గాన్ని అనుసరించి అనాదిగా వస్తున్న ఎన్నో పర్వదినాలను మనం పాటిస్తూ వస్తున్నామన్నారు. ఇందులో భాగమే కార్తీక మాసంలో జరుపుకునే వన సమారాధన కార్యక్రమం అన్నారు. పిల్లలు, పెద్దలలో ఉన్న సృజనాత్మకతను తట్టిలేపే క్రీడలు, నృత్యాలు, సంగీత కచేరీలు నిర్వహించడానికి మంచి అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు హింగే శివాజీ, ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొల్లూరు కండె రావు, ముఖ్యసలహా దారుడు పేర్వాల లింగమూర్తి, నాగుర్ల సంతోష్, జిల్లా ఉపాధ్యక్షుడు నాగుర్ల రాజేశ్వర్ రావు, వరికెల కిషన్ రావు, నడికూడ మండల అధ్యక్షుడు లోకటి నాగేష్, పరకాల మండల ప్రధాన కార్యదర్శిఅడగాని జనార్ధన్, పట్టణ అధ్యక్షుడు నాగుర్ల శ్రీనివాస్, మహిళా నాయకురాలు హిరాబాయి తదితరులు పాల్గొన్నారు.

## జెడ్ పి హెచ్ఎస్ బాలుర లో యు డైస్ శిక్షణ కార్యక్రమం

***ధర్మసాగర్ నవంబర్10(ప్రభాతవార్త):***

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ కాంప్లెక్స్ పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్ గూర్చిన శిక్షణ కార్యక్రమాన్ని ధర్మసాగర్ మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ శిక్షణకు ధర్మసాగర్ కాంప్లెక్స్ ఇంచార్జ ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ సమన్వయకర్తగా వ్యవహరించగా నవనీత్ కుమార్ రామకృష్ణలు రిసోర్స్ పర్సన్లు గా వ్యవహరించారు. ఈ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అందరూ డాటా క్యాప్చర్ ఫార్మాట్లు శిక్షణలో ఇచ్చిన విధంగా పూర్తిచేసి రెండు రోజుల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అందజేయాలని తెలిపారు.

## సంక్రమిత అసంక్రమిత వ్యాధులు ప్రభరిల్ల కుండా చర్యలు

**డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్**

*వరంగల్ సిటీ నవంబర్ 10 ప్రభాతవా*

నగరంలో సంక్రమిత అసంక్రమిత వ్యాధులు ప్రభరిల్ల కుండా తగు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బి సాంబశివరావు ఆదేశాల మేరకు చింతల్, పుప్పాలగుట్ట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ అసంక్రమిత వ్యాధుల, ల్యాబ్ టెస్టుల రికార్డులను పరిశీలించి ప్రతి



రికార్డులను అప్డేట్ చేయాలని ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం ఆరోగ్య కార్యకర్త ఆశా కార్యకర్తలతో ఇంటింటి సర్వేలో పాల్గొని గర్భిణీ స్త్రీల నమోదు, అసంక్రమిత వ్యాధుల నమోదు పరిశీలించి తగ్గు సూచనలు చేసారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని కార్యక్రమాల వారీగా అన్ని రికార్డులను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. ప్రధానంగా దోమలు పెరగకుండా, కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకొని వ్యాధులకు గురికాకుండా ఉండాలని ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచించే సూచనలలో డ్రైడేను తప్పనిసరిగా పాటించి దోమలను పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ వేడి చేసి చల్లార్చిన నీటిని తీసుకోవాలని, వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రజలలో ఆరోగ్య కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం చేసి సంక్రమిత అసంక్రమిత వ్యాధులు వ్యాప్తి చెందకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతల్ వైద్యాధికారి డాక్టర్ దిలీప్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంజీఎం హాస్పిటల్ లో సౌకర్యాలు మెరుగుపరచండి

*వరంగల్ సిటీ నవంబర్ 10 ప్రభాతవా*

ఉత్తర తెలంగాణలో పేదలకి వైద్య సేవలు అందించే ఎంజీఎం హాస్పిటల్ లో సౌకర్యాలు మెరుగుపరచాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ఎంజీఎం సూపరిండెంట్ కి విజ్ఞప్తి చేసారు. సోమవారం ఎంజీఎం సూపరిండెంట్ చాంబర్ లో ఆయనను కలిసిన సందర్భంగా డాక్టర్ మాట్లాడారు. ఎంజీఎం హాస్పిటల్ లో పేద రోగులకి సరైన వైద్య సదుపాయాలు అందటం లేదని వస్తున్న వార్తా కథనాలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలియజేశారు. డాక్టర్లు నర్సింగ్ స్టాఫ్ కొరతగా ఉండటం ల్యాబ్ సౌకర్యాలు టెక్నీషియన్లు మందులు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడం రోగులు తీవ్రమైన అసౌకర్యానికి గురవుతున్నారు. చొరవ తీసుకొని ఎంజీఎం లో పరిణామాలను పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. హాస్పిటల్ లో ఉద్యోగులు సమయపాలన పాటించకపోవడం అవినీతి ఆరోపణలతో ఎంజీఎం ప్రతిష్ట దెబ్బతింటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎంజీఎం హాస్పిటల్ పై కలెక్టర్ ప్రజాప్రతినిధులు ప్రభుత్వం దృష్టి సారించి హాస్పిటల్ లో సౌకర్యాలు మెరుగుపరిచే విధంగా చర్యలు చేపట్టాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త డా.పాలడుగుల సురేందర్, విజయ్ కుమార్, కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాసమస్యలపై అధికారులు చురుకుగా వ్యవహరించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

*వరంగల్ సిటీ నవంబర్ 10 ప్రభాతవా*

ప్రజా వాణిలో వచ్చిన పిర్యాదుల సమస్యలపై అధికారులు పారదర్శంగా వ్యవహరించి పరిష్కారం చూపించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిడబ్ల్యు ఓ రాజమణిలతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో



పాల్గొన్నారు. గ్రీవెన్స్ అనంతరం అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని వివిధ మండలాల వచ్చిన పిర్యాదుల సంబంధిత శాఖాధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దరఖాస్తులను తమ పరిధిలో పరిష్కరించగలిగిన వాటిని వెంటనే పరిష్కరించాలని, పరిధికి సంబంధించి కాని అంశాలపై దరఖాస్తుదారులకు లిఖిత పూర్వకంగా తెలుపుతూ సరైన సూచనలు అందించాలని తెలిపారు. మొత్తం 165 దరఖాస్తులు స్వీకరించగా, కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. అందులో భూ సమస్యలు 45, గృహ నిర్మాణ శాఖకు 15, కలెక్టరేట్ 15, జిడబ్ల్యు ఎంసీ 8, పోలీసు శాఖ 6 ఇతర శాఖలకు సంబంధించినవి 76 దరఖాస్తులను సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ అధికారి గణపతి, ఆర్డీఓ ఉమారాణి, వివిధ జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యాచరణ

**వీధి కుక్కలు సంచరించకుండా అనిమల్ వెల్ఫేర్ బోర్డు నిబంధనలు**

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

*వరంగల్ సిటీ నవంబర్ 10 ప్రభాతవా*

నగరంలోని జన సంచార ప్రాంతాల్లో వీధి కుక్కలు ఉండకుండా సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యాచరణ (యాక్షన్ ప్లాన్) సిద్ధం




చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో వీధి కుక్కల నియంత్రణ పై ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి తగు సూచనలు చేశారు. జన సమూహ ప్రాంతాలైన పాఠశాలలు రైల్వే, బస్ స్టేషన్లు, ఆసుపత్రులు పార్కులు, ఆలయాలు తదితర ప్రాంతాల్లో వీధి కుక్కలు సంచరించకుండా తగు చర్యలు చేపట్టాలని ఇటీవల సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిందని, అందుకు అనుగుణం గా అనిమల్ వెల్ఫేర్ బోర్డు ఆఫ్ ఇండియా (ఏ డబ్ల్యు బి ఐ)వారి సూచనలను పరిగణలోకి తీసుకొని బల్దియా వ్యాప్తం గా 66 డివిజన్ లలో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయడానికి ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ శానిటేషన్ విభాగాలు సమన్వయం తో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ ఎస్. ఈ సత్యనారాయణ సి.ఎం.హెచ్ ఓ డా.రాజారెడ్డి, సి హెచ్ ఓ రమేష్, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఎం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఉద్యమ కవి అందెశ్రీకి ఘన నివాళులు

*భీమదేవరపల్లి నవంబర్ 10 ప్రభాతవార్త:*

ముల్కనూర్ లో ఉద్యమ కవి అందెశ్రీకి ప్రజా సంఘాలు ఘన నివాళులర్పించారు. సోమవారం రోజున అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజాసంఘాలు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హుస్నాబాద్ నియోజవర్గ



జేఏసీ చైర్మన్ కవ్వలక్ష్మారెడ్డి అందెశ్రీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ పోరాటంలో తన పాట లతో తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసిన గొప్ప మానవతావాది అని తెలంగాణ రాష్ట్ర గీతాన్ని అర్పించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి జేఏసీ మండల్ చైర్మన్ ద్యాగలసారయ్య, మాజీ ఉపసర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలుగురి రాజు, ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి, మండల సురేందర్, అప్పని భిక్షపతి, మాడుగుల కొమురయ్య ,మంగరామచంద్రం, రేణిగుంట్ల భిక్షపతి,చిదురాల స్వరూప, శారద మాడుగుల అశోక్, తాళ్లపల్లి ఆశీర్వాదం ప్రతాప్ సుధాకర్ రవీందర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

## పరామర్శించిన జేఏసీ నాయకులు

*భీమదేవరపల్లి నవంబర్ పది ప్రభాతవార్త:*

రజక సంఘ నాయకులు,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కుటుంబాన్ని



జేఏసీ నాయకులు పరామర్శించారు. మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరులో రజక సంఘం నాయకుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడికందుల సమ్మయ్య గుండెపోటుతోహఠాత్ మరణం చెందగా జేఏసీ నాయకులు చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, భీమదేవరపల్లి మండల జేఏసీ చైర్మన్ ద్యాగల సారయ్య, ఎమ్మార్పీహుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకట్ స్వామి మృతుడి కుటుంబ సభ్యులు గుడి కందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీల్లో ఓరుగల్లు విద్యార్థుల ప్రతిభ

*వరంగల్ సిటీ నవంబర్ 10 ప్రభాతవార్త*

భారత్ వికాస్ పరిషత్ బివిపి ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన భారత్ ఖోజానో క్విజ్ పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన శారదా హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని తృతీయ బహుమతి గెలుచుకున్నట్లు బివిపి కార్యదర్శి కె.సత్యనారాయణ, స్కూల్ కరస్పాండెంట్ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో తెలంగాణ వ్యాప్తంగా 17 టీంలు ఒక్కో టీంకు నలుగురు చొప్పున 68 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జూనియర్స్ విభాగంలో పాల్గొన్న వరంగల్ శారద హై స్కూల్ విద్యార్థులు ఆర్ మనీంద్ర, ఎండి అయాన్ అలీ రాష్ట్రస్థాయి అవార్డును అందుకున్నారు. వీరికి మొమెంటో, ప్రశంస పత్రాలను బీవీపీ తెలంగాణ ప్రాంత ప్యాట్రన్స్ హనుమంతరావు, అశ్విని సుబ్బారావు, బివిపి రీజనల్ ప్రాంత బాధ్యులు ఈడి నాగరాజు, నాగ శేకర్ గుప్తా, శివరామకృష్ణ, సదాశివారెడ్డి చేతుల మీదుగా అందజేశారు.



# స్పెషల్‌డ్రైవ్ ద్వారా దరఖాస్తులు పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*జనగామ టౌన్, నవంబరు 10 ప్రభాతవార్త :*

ప్రజావాణిలో ప్రజలు వివిధ సమస్యలపై చేసిన దరఖాస్తులను స్పెషల్ డ్రైవ్ ద్వారా పరిష్కరించాలని సంబంధిత శాఖలకు చెందిన అధికారులకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలసమస్యల పైన 94వినతులను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా స్వీకరించారు. అనంతరం వివిధ అంశాల మీద జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన 94దరఖాస్తులు పెండింగ్ లేకుండా అన్ని శాఖల అధికారులు పూర్తిస్థాయిలో పరిష్కరించాలన్నారు. ఈనెల 13న కలెక్టరెట్‌లోని ఉద్యోగులందరికి, ప్రింట్, ఎలక్ట్రానిక్, మీడియా వారికి కలెక్టరెట్ లో మెడికల్ క్యాంపు నిర్వహణ ఉంటుందని, దీనిని అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా అధికారులు, మండల స్పెషల్ అధికారులు, తహసీల్దార్‌లు ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షణ చేయాలనీ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సజావుగా కొనుగోళ్లు జరగడంతో పాటు అన్ని రిజిస్టర్‌ల నిర్వహణ సవ్యంగా ఉండేలా చూడాలన్నారు. మండలస్పెషల్ అధికారులు వారి పరిధిలో గల పాఠశాలలను, అలాగే అన్ని సంక్షేమశాఖల అధికారులు వారికి సంబందించిన హాస్టల్‌లను సందర్శించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెడుతున్నారా లేదా అని పరిశీలించాలన్నారు. చలి తీవ్రత మొదలైన నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యంపట్ల ప్రత్యేకశ్రద్ధ పెట్టాలన్నారు. దిక్సూచి కార్యక్రమంలో భాగంగా మొదలుపెట్టిన మెడికల్ క్యాంపులను త్వరగా పూర్తి చేయాలన్నారు. కొత్తగా వచ్చిన ఎంపీడీఓలకు ఇందిరమ్మ ఇల్లు, జిల్లా గ్రామీణభివృద్ధి, వివిధ శాఖలకు చెందిన అంశాలమీద వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్, ట్రైని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తేజస్విని, డిఆర్డీవో పీడీ వసంత, కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



# చెరువుల్లోకి చేప పిల్లల పంపిణీ ఎప్పుడో..?

## - మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల ఎదురుచూపులు

*బచ్చన్నపేట, నవంబరు 10 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలంలోని పలు గ్రామాలలో గల చెరువులు, కుంటలు ఉండగా వాటి విస్తీర్ణం సుమారు వందలఎకరాల వరకు ఉంటుంది. మండలంలోని అన్ని మత్స్యకార సహకార సంఘాలున్నాయి. అందులో బెస్త ముదిరాజ్ కులం కుటుంబాలు చేపలుపట్టి విక్రయించి ఉపాధిని పొందుతున్నారు. నెల దాటినా ఊసేలేని టెండర్ల ప్రక్రియ ఈ ఏడాది కూడా చేపపిల్లలను చెరువుల్లోకి వదలరా..? ఏమీ.. అంట్టూ ఆందోళన చెందుతున్న మత్స్యకారులు తమ ఉపాధిని దెబ్బతీయొద్దని ప్రభుత్వానికి విన్నవిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతీ మేనెలలో చేప పిల్లలను కొనేందుకు టెండర్లకు ఆహ్వానం మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి చేయూత మత్స్యకారుల ఉపాధిని ప్రోత్సహించేందుకు గత ప్రభుత్వం ఉచితంగా చేపపిల్లల పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టింది. తద్వారా మత్స్యకారులు వాటిని పెంచి.. విక్రయించి మంచి లాభాలు గడించారు. కానీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత ఈ పథకంపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఇప్పటివరకూ చేపపిల్లల పంపిణీకి సంబంధించి టెండర్ల ప్రక్రియకు ఊసేలేదు. ఈ ఏడాది కూడా చెరువుల్లో చేప పిల్లలను ప్రభుత్వం వదులుతుందా..? లేదా..? అనే అనుమానాలు మత్స్యకారుల్లో వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం చేప పిల్లలను పంపిణీ చేసి ఆదుకోవాలని పలు గ్రామాల సొసైటీ సంఘాల మత్స్యకారులతోపాటు పోచన్నపేట మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు అరకుల శ్రీనివాస్, సంఘ సభ్యులు బాల్ నరసయ్య, నీల పాపయ్య, గందే సిద్దులు, గుండం సిద్ధులు, చాదరబోయిన యాదగిరి, నరసయ్య, సోమయ్య, పంబాల సిద్ధులు, పలువురు కోరుతున్నారు.



# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

*రఘునాథపల్లి, నవంబరు 10 ప్రభాతవార్త :*

రైతులు పండించిన ఫరిధాన్యాన్ని దళారులచేతిలో మోసపోకుండా పీఏసీఎస్, ఐకేపీ సెంటర్ల ద్వారా కొనుగోలుచేసి రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు రఘునాథపల్లి మండలం కంచనపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రంను వారు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కంచనపల్లి సొసైటీ నూతన భవనానికి కృషి చేస్తామన్నారు. అలాగే కంచనపల్లిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం త్వరలోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదేవిధంగా రైతులకు ఇబ్బందులు లేకుండా టార్డిలిన్లు. ప్యాడీ క్లీనర్లు అందుబాటు ఉన్నాయని. రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్‌చందర్ రెడ్డి, కంచనపల్లి పీఏసీఎస్ చైర్మన్ అయిత జయరాములు, డిసిసి బ్యాంకు ఆడిటర్ ఉమాశంకర్, ఏఈఓ కరుణాకర్, సొసైటీ సీఈఓ ప్రశాంత్, సొసైటీ పాలకవర్గ సభ్యులు, జనగామ మార్కెట్ డైరేక్టర్లు, రఘునాథపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి, జిల్లా యువజన నాయకులు లోనే శ్రావణ్ కుమార్. గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు లోనే సోమాజి, సీనియర్ నాయకులు, గ్రామరైతులు తదితరులు పాల్గొన్నారు.



# అందెశ్రీ చిత్రపటానికి నివాళులు..

*రఘునాథపల్లి, నవంబరు 10 ప్రభాతవార్త :*

ప్రముఖ తెలంగాణ ప్రజాకవి అందెశ్రీ మరణం తెలంగాణ ప్రజలకు తీరని లోటుఅని మాజీ సర్పంచ్ కొయ్యడ మల్లేష్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో అండర్పాస్ వద్ద అందెశ్రీ చిత్రపటానికి తెలంగాణ ఉద్యమ కళాకారుల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో సంస్కృతిక ఉద్యమ పాటలను గుర్తు చేసుకున్నారు. సామాజిక గేయాలు, ఉద్యమ గేయాలు, ప్రకృతి గేయాలు, సినిమా గేయాలు రాయడంలో అందెశ్రీకి ఎవరు సాటిలేరన్నారు. లాలపేటలోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్లో తన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తన పాటలు సమాజాన్ని మార్పులో తెలంగాణ రాష్ట్రం సిద్ధించడంలో ప్రముఖ పాత్రను పోషించాయి. ఈ కార్యక్రమంలో వెల్ది మాజీ సర్పంచ్ కొయ్యడ మల్లేష్, కల్వకూరి హరినాథ్, రాసమల్ల మల్లేష్, జీడికంటి శ్రీనివాస్, నీలం భాస్కర్, గొంగళ్ళ కుమార్, సింగపురం అఖిల్, మాటూరి శివ, తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త

# కార్తీకమాసం సందర్భంగా అన్నంతో అభిషేకం

*జనగామ కల్చరల్, నవంబరు 10 ప్రభాతవార్త :*

శ్రీ నగేశ్వర వాసవి కన్యకాపరమేశ్వరి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా సోమవారం స్వామివారికి నంగునూరి లక్ష్మీనారాయణ - లక్ష్మీ దంపతులచే అన్నాభిషేకం(అన్నంతో అభిషేకం) కార్యక్రమం దేవాలయ పూజారులు నాగరాజు శర్మ, అవ్వరు ప్రసాద్‌శర్మ లచే వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నాభిషేకం జరిగిన ప్రసాదంను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహంకాళి హరిశ్చంద్రగుప్తా, లగిశెట్టి వీరలింగం, చొక్కారపు శ్రీనివాసు, సోమరాజేశ్వర్, మహిళా భక్తులు పాల్గొన్నారు.



# చిన్నరామన్‌చర్ల రెడ్డిసంఘం నూతన కమిటీ ఎన్నిక

*బచ్చన్నపేట, నవంబరు 10 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలంలోని చిన్నరామనచర్ల గ్రామ రెడ్డిసంఘం సభ్యులచే నూతన కమిటీ ఎన్నిక సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సంఘం అధ్యక్షులుగా మంద కమలాకర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా గుర్రాల రాజురెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పాతూరి రామచంద్రారెడ్డి, డిప్యూటీ కార్యదర్శిగా వంగ నర్సిరెడ్డి, కార్యవర్గ సభ్యులు పుర్మరామిరెడ్డి, సిద్ధారెడ్డి, రామచంద్రారెడ్డి, దాసరి కరుణాకర్‌రెడ్డి, రాంరెడ్డి పలువురు సంఘసభ్యులు పాల్గొన్నారు.



# హమాలీ యూనియన్ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

*రఘునాథపల్లి, నవంబరు 10 ప్రభాతవార్త :*

ఈనెల 14న ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా 2వ మహాసభ జిల్లాకేంద్రంలోని సీఐటీయు కార్యాలయంలో నిర్వహించే మహాసభను విజయవంతం చేయాలని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు కోరారు. సోమవారం రఘునాథపల్లి మండలకేంద్రంతో పాటు నిడిగొండ మహాలక్ష్మిగోదాం హమాలి యూనియన్ సమావేశం మద్దూరి యాదగిరి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా రాపర్తి రాజు మాట్లాడుతూ మహాలక్ష్మి గోదాంలో పనిచేస్తున్న హమాలి కార్మికులకు కనీస వసతులులేవని మంచినీళ్లతోపాటు పని ముగించుకున్న తర్వాత కార్మికులు కడుక్కోవడానికి జనరల్ వాటర్‌సైతం లేవని దీనివలన తీవ్రంగా ఇబ్బంది పడుతున్నట్లు యూనియన్ దృష్టికి వచ్చిందన్నారు. గోదాములో రాత్రిపూట లైట్లు లేకపోవడంతో ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఉందన్నారు. ఈ విషయమై సంబంధిత గోదాం యజమాని, అధికారులు పట్టించుకొని కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. లేనిపక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పొదల నాగరాజు మండల నాయకులు కడారి ఆంజనేయులు, బైరగోని బాలరాజు, గోదాం హమాలి యూనియన్ నాయకులు పాల్గొన్నారు



# అందెశ్రీ మరణం కళారంగానికి తీరనిలోటు

నర్సంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త

డాక్టర్ అందెశ్రీ మరణం కళారంగానికి తీరని లోటని నర్సంపేట తెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్ నెల్లుట్ల సుమన్ అన్నారు. సోమవారం పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద గుండెపోటుతో మరణించిన తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రజావాగ్గేయకారుడు అందెశ్రీ చిత్రపటానికి పూలమాలవేసి తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నర్సంపేట తెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్ నెల్లుట్ల సుమన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయ హే తెలంగాణ గీత రచయిత, ప్రకృతి కవి లోక కవి ప్రజావాగ్గేయకారునీ మరణం కళా రంగానికి తీరనిలోటని అన్నారు.తెలంగాణ సమాజాన్నీ అనేక పాటల ద్వారా చైతన్యంచేసి మేల్కొల్పిన గొప్ప వాగ్గే కారుడు అందశ్రీ అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తనదైన శైలిలో జన జాతరలో మన గీతం జయకేతనమై ఎగారాలి అంటూ తెలంగాణ యువతను ఉద్యమాల వైపు



మళ్లించిన గొప్ప కవి అందెశ్రీ అని అన్నారు. చూడ చక్కని తల్లి చుక్కల్లో జాబిల్లి అంటూ పల్లె తనాన్ని ప్రపంచానికి తెలియచెప్పిన లోక కవి అందెశ్రీ అని అన్నారు. అందెశ్రీ గారి ఆత్మ ఏ లోకానున్న శాంతించాలని కోరుతూ కన్నీటి నివాళులు అర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు తాళ్ల సునీల్, యోచన, గాదెపాక బాబు, పడ్నిద రాజేందర్, బరిగేల రవీందర్, మేఘం, పవన్ భాస్కర్,నరేందర్ పాల్గొన్నారు.

## బోజర్వు పాఠశాలలో అందెశ్రీకి ఘననివాళి

చెన్నారావుపేట, నవంబర్ 10, ప్రభాతవార్త



మండలంలోని బోజర్వు ప్రభుత్వ పాఠశాలలో స్వర్గీయ కవి రచయిత అందెశ్రీకి ఘన నివాళ్లు అర్పించారు. తెలంగాణ ఉద్యమానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చి ప్రజలను చైతన్యవంతం చేయడంలో అందెశ్రీ తన కవితారచనల ద్వారా ఎంతో కృషి చేశారు. అలాంటి కవి సోమవారం అకస్మాత్తుగా మృతిచెందడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్ర రవీందర్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కవిరచనలో తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పరమేశ్వర్, రమేష్, రాజు, శ్వేతశ్రీ తదితరులు పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో క్లాత్ స్టోర్ దగ్ధం

నర్సంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త



విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఆ స్టోర్ దగ్ధమైన సంఘటన సోమవారం నర్సంపేట పట్టణంలో నెలకొంది. పట్టణంలోని జయశ్రీ టాకీస్ సమీపంలో గల ఓ క్లాత్ స్టోర్ షాపు లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి షాపు మొత్తం దగ్ధమైంది. ప్రమాద సమయంలో ఇంట్లో ఉన్న ఇద్దరు వ్యక్తులు ప్రాణాలతో బయటపడడంతో ప్రాణ నష్టం తప్పింది. ప్రమాద సంఘటనలో షాపులోని దుస్తులు, విలువైన వస్తువులు దగ్ధం కావడంతో 80 లక్షల రూపాయల మేర నష్టం వాటిల్లి నట్లు షాప్ యజమాని బొప్పరాతి రాజు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

-బట్టల వర్తక సంఘం ఆర్థిక సహాయం...

కాగా నష్టపోయిన బట్టల వర్తకుడు రాజుకు నర్సంపేట బట్టల వర్తక సంఘం ఆధ్వర్యంలో ఒక లక్ష రూపాయల తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించి తోటి వర్తకులు పరామర్శించారు.

# పలు గ్రామాల్లో బాధితులకు చెక్కుల పంపిణి

చెన్నారావుపేట, నవంబర్ 10, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలకు స్థానిక కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణి చేశారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన కంది రాజిరెడ్డి ఇటీవలే అనారోగ్యానికి గురయ్యారు. దీంతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ఒక లక్ష 20వేలు మంజూరి అయ్యాయి. అలాగే కాదర్పేటలో చింతం సతీష్ అనారోగ్యానికి గురికాగా రూ.12వేలు మంజూరి అయ్యాయి. కాగా కోనాపురం గ్రామంలో అన్నెబోయిన కవిత సాంబయ్యలు అనారోగ్యానికి గురికాగా రూ.ఒకలక్ష మంజూరి అయ్యాయి. అట్టి చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు వారికి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కంది నారాయణరెడ్డి, గూడ మహేందర్, కల్లెపు రాజశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్యాదవ్, మహిళా అధ్యక్షురాలు బండి పద్మ, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్క విజేందర్, కుండె కుమారస్వామి, ఖాదర్పేటలో వర్కింగ్ ప్రెసిడెంట్ పెంతల రాజు, ఉప్పుల



దేవేందర్, కూస సాయిరెడ్డి, కొనకటి అంజిరెడ్డి, కూస సాయిబాబా, కోనాపురంలో మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, నర్సింహరాములు, మల్లయ్య, రవీందర్, లింమూర్తి, యాకయ్య, రాంబాబు తదితరులు ఉన్నారు.

## జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శిగా మధూకర్

చెన్నారావుపేట, నవంబర్ 10, ప్రభాతవార్త




గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శిగా మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పరికి మధూకర్ మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 9న నర్సంపేట పట్టణంలో జరిగిన జిల్లా మూడో మహాసభలో రాష్ట్ర కార్యవర్గం పలు విషయాలపైన చర్చించింది. రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ ఆధ్వర్యంలో సమావేశమైన జిల్లా కార్యదర్శిగా మధూకర్ను నియమించినట్లు పేర్కొన్నారు. సంఘం స్థాపించిన నాటి నుండి నేటి వరకు పరికి మధూకర్ నిరంతరం సంఘం బలోపేతానికి కృషి చేస్తున్నారన్నారు. కాగా తనపై నమ్మకంతో మూడోసారి జిల్లా కార్యదర్శిగా నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నల్లబెల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త

దళితుల ఆత్మగౌరవం, అస్తిత్వాన్ని కాపాడుకోవడమే లక్ష ్యంగా నవంబర్ 17 నా చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు పరికి రత్నం మాదిగ అన్నారు.చట్టాన్ని అతిక్రమించి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తి సీజేఐ బీ ఆర్ గవాయ్ పై దాడిని ఖండిస్తూ రాజ్యాంగ రక్షణ కోసం, దళితుల మీద దాడులను ఎదుర్కోవడం కోసం, ఎక్కడైతే దాడి జరిగిందో అక్కడే తేల్చుకుందామని, మన అస్థిత్వాన్ని, మన ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం కోసం దళితులు, పీడిత వర్గాల ప్రజలు అందరూ నవంబర్ 17 న చలో ఢిల్లీ అంటూ రావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మందకృష్ణ పిలుపు మేరకుచలో ఢిల్లీ కార్యక్రమాన్ని



విజయవంతం చేయడానికి మండల కేంద్రం నుండి అధిక సంఖ్యలో తరలిరావాలని వారన్నారు. అనంతరం అకాల మరణం చెందిన దళిత మేధావి, తెలంగాణ రచయిత, తెలంగాణ ప్రజా చైతన్య గాత్రం అందే శ్రీ గురించి మాట్లాడుతూ అందెశ్రీ సేవా చిరస్మరణీయం, జయజయహే అంటూ తెలంగాణ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన గొంతు మూగబోయింది అని ఇది మనం అందరం బాధ పడాల్సిన విషయం అని ఆయన చిత్ర పటానికి



మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల సీనియర్ నాయకులు పరికి కోర్నెల్ , మనుగొండ ప్రసాద్, జన్ను జయరావు, నాగెల్లి ప్రకాష్, నాగెల్లి అనిల్ , మనుగొండ సూర్య పవన్, కోడూరి ప్రదీప్, పొడేటి సాగర్, పరికి కుమార్, గుడెపు పాపయ్య, పులి రమేష్, కోడూరి సిద్దు, కనుకం శ్రీకాంత్, దండు ప్రవీణ్, నాగెల్లి సుభాష్, కోగిల సుభాష్, నాగేలి సురేష్, ఈధునురి విజయ్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణి

చెన్నారావుపేట, నవంబర్ 10, ప్రభాతవార్త



ఓపెన్ స్కూల్ విధానం ద్వారా చదువుతున్న విద్యార్థులకు సోమవారం పాఠ్యపుస్తకాలను పంపిణి చేశారు. 2025-26వ విద్యాసంవత్సరానికి గాను చెన్నారావుపేటలోని ఓపెన్ స్కూల్ సెంటర్ నందు పది, 12 తరగతుల విద్యా బోధన చేస్తున్నారు. వారందరికి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటి అక్రిటియేటర్ ఇన్స్టిట్యూట్ కోఆర్డినేటర్ హెచ్ఎం పాపమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించారు. ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని ఓపెన్ విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కోఆర్డినేటర్ పోలెపల్లి రవి, ఉపాధ్యాయులు వేముల కిషోర్, శ్రీనివాస్రెడ్డి, మంజుల, సిబ్బంది రాజశేఖర్, సునిల్, సిఆర్పి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

దుగ్గొండి, నవంబర్ 10, ప్రభాతవార్త

మండలంలోని పోనకల్ గ్రామానికి చెందిన రెడ్డబోయిన కుమారస్వామి ముదిరాజ్ సోమ వారం అనారోగ్యంతో మృతిచెందారు. మృతుని ప్రార్థీవ దేహానికి ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నర్సంపేట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పొన్నం మొగిళి ముదిరాజ్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరా మర్శలో నాయకులు ఒరుగంటి తిరుపతి ముదిరాజ్, లక్క రమేష్, దుగ్గొండి సేవా సమితి మండల అధ్యక్షుడు జటబోయిన రాజేందర్ ముది రాజ్, కాట్ల కోమల భద్ర య్య, మాజీ సర్పంచ్ బొమ్మగాని వెంకటేశ్వర్లు, మాజీఎంపిటిసి బండి జగన్నాథం, ఎన్ఎంఆర్ ముదిరాజ్ సేవా సమితి సేవకులు దండు చిరంజీవి ముదిరాజ్, బోషయ్య, రాసమల్ల ప్రభాకర్ ముదిరాజ్, బోళ్ల రవి, లక్క నరేష్, తదితరులు పాల్గొన్నారు.

-బీసీ నాయకుల పరామర్శ...

రెడ్డబోయిన కుమారస్వామి ప్రార్థీవ దేహానికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు



డ్యాగల శ్రీనివాస్ పూలమాల వేసి నివాళ్లర్పిం చారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. . ఈ పరామర్శలో కడారి సురేష్యాదవ్, కానుగుల కుమారస్వామి, బండారి ప్రకాష్, పొన్నాల మైపాల్, బొమ్మగాని రవీందర్గౌడ్, తక్కళ్లపల్లి అజేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గురుకులానికి ఫ్యాన్ల బహూకరణ

చెన్నారావుపేట, నవంబర్ 10, ప్రభాతవార్త

చెన్నారావుపేటలోని కస్తూర్భాగాంధీ బాలికల గురుకులానికి దాతలు చేయూతనందించారు. మండలంలోని జల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు పుల్లూరి జగన్మోహన్ద్వారా రూరల్ స్కూల్ ఎంపవర్మెంట్ సంస్థ తెలుగు సొసైటి ఆఫ్ అమెరికాకు చెందిన కేశవరాజు సహకారంతో లక్ష 15వేల రూపాయలు గల ఫ్యాన్లను గురుకులంలో జరిగిన కార్యక్రమంలో అందించారు. ఈ సందర్భంగా ఎంఈవో సరళ మాట్లాడుతూ ఎక్కడో ఉన్నటువంటి దాతలు ఇలా ముందుకు వచ్చి గురుకులం అభివృద్ధికి సహకరించడం ఎంతో గర్వకారణమన్నారు.

## బిసి ఆక్రోశ సభను విజయవంతం చేయండి

ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి రమేష్.



**చిట్యాల, నవంబర్ 10 ప్రభాతవార్త:** ఈనెల 15న కామారెడ్డి జిల్లాలో జరగబోయే బీసీల ఆక్రోశ సభను విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతల రమేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆక్రోశ సభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను సోమవారం వివిధ సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చింతల రమేష్ మాట్లాడుతూ 130 కులాల బీసీ సమూహం రెండు కోట్ల నలభై లక్షల జనాభా ఉండగా పొందుతున్న రిజర్వేషన్లు కేవలం 29 శాతం మాత్రమేనని అన్నారు. బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండలం నుండి సభకు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్య క్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ జేఏసీ మండల కోఆర్డినేటర్ శీలపాక నాగరాజు, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య, వివిధ కుల సంఘాల అధ్యక్షులు కానుగుల కొమురయ్య, మేడిపల్లి శ్రీనివాస్, మాదాసు దేవేందర్, సామల రమేష్, ఉయ్యాల రమేష్, గోల్కొండ సతీష్, జన్నే యుగేందర్, గోల్కొండ సురేష్, పుల్ల అశోక్, నేరెళ్ల రమేష్, కుమార్, గురుకుంట్ల కిరణ్, పేపర్ రమేష్ , శాస్త్రాల తిరుపతి పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన బాడీ బిల్డర్ కు అభినందన

భూపాలపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త



బాడీ బిల్డింగ్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి అవార్డులు స్వాధీనం చేసుకున్న భూపాలపల్లి ఏరియా చెందిన సింగరేణి ఉద్యోగి శ్రీనివాస్ రెడ్డిని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి సోమవారం అభినందించారు. క్లాసిక్ బాడీ బిల్డింగ్ పోటీల్లో ద్వితీయ స్థానం, క్లాసిక్ ఫిజిక్ లో తృతీయ స్థానం సాధించిన భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఆరవగనికి చెందిన సింగరేణి ఉద్యోగి ఎస్ శ్రీనివాస్ రెడ్డిని సోమవారం జీఎం కార్యాలయం ఆవరణలో జీఎం రాజేశ్వర్ రెడ్డి శాలువా కప్పి సన్మానం చేశారు. గతంలో శ్రీనివాసరెడ్డి బాడీ బిల్డింగ్ పోటీల్లో కోల్ ఇండియా స్థాయిలో బంగారు పతకం సాధించి మిస్టర్ ఇండియా టైటిల్ను కైవసం చేసుకున్నాడు. శ్రీనివాసరెడ్డి బాడీ బిల్డింగ్ పోటీల్లో మరిన్ని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పథకాలను సాధించాలని జీఎం ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం జ్యోతి, డీజీఎం కృష్ణ ప్రసాద్, ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ ను రద్దుచేసి ఓపీఎస్ ను అమలు చేయాలి

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు రఘుపతి.



**చిట్యాల, నవంబర్ 10 ప్రభాతవార్త:** సిపిఎస్ ను రద్దుచేసి ప్రభుత్వం ఓ పి ఎస్ (పాత పెన్షన్ ) విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడు కానుగుల రఘుపతి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం మండల శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కానుగుల రఘుపతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి విస్మరించిందని విమర్శించారు. ఎప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో పెండింగ్ లో ఉన్న డి ఏ లను విడుదల చేయాలని, ఉపాధ్యాయ ఉద్యోగులందరికీ నగదు రహిత వైద్యం అందించే విధంగా హెల్త్ కార్డులను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి గోపగాని భాస్కర్, జిల్లా గౌరవాధ్యక్షుడు బుర్ర సదయ్య, జిల్లా బాధ్యులు మారబోయిన మహేందర్, మనోహర్, సట్లపల్లి మధు, మండల గౌరవ అధ్యక్షుడు శ్రీరామ్ రఘుపతి, ఉపాధ్యక్షులు సతీష్, ప్రవీణ్, సుధాకర్, లక్ష్మీ ప్రపతి తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం

భూపాలపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త



సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్టు కార్మిక సంఘం బి ఎం ఎస్ ద్వితీయ ద్వై వార్షిక మహాసభలు కొత్తగూడెంలో యాదగిరి సత్తయ్య అధ్యక్షతన జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్యదర్శి పి మాధవ నాయక్, విశిష్ట అతిథులుగా పులి రాజారెడ్డి, ఎమ్ రమాకాంత్, మహేష్, టీఎస్ పవన్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్, వై సారంగ పాణి తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాధవ నాయక్ మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని తెలిపారు. జాతీయ నాయకులు కొత్త కాపు లక్ష్మారెడ్డి నాయకత్వంలో ఈ పోరాటం కొనసాగుతుందని కాంట్రాక్టర్ మారినప్పటికీ పాత కార్మికులను కొనసాగించాలని నిబంధనను యాజమాన్యంతో అమలు చేయించ గలిగేది కేవలం బి ఎం ఎస్ మాత్రమే అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు ఐఎంఈ పిఎంఈ కింద 2500 చెల్లింపు వ్యవస్థను సింగరేణిలో బిఎంఎస్ అమలు చేయించిందని, కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపు, బోనస్ అమలు, సెక్యూరిటీ గార్డులకు యూనిఫామ్ అమలు వంటి అనేక సమస్యలను సాధించడం జరిగిందన్నారు. అనంతరం కాంట్రాక్టు కార్మికుల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చవ్వా మహేష్, ప్రధాన కార్యదర్శిగా వేణుగోపాల్, ఉపాధ్యక్షురాలుగా నిర్మల, డిప్యూటీ జనరల్ సెక్రటరీగా నాగేశ్వరరావు, రాము ఎన్నుకున్నారు. అదేవిధంగా సింగరేణి కాంట్రాక్టు మజ్దూర్ సంఘ్ భూపాలపల్లి బ్రాంచ్ కమిటీ ఈ సందర్భంగా నియమించారు. పసులోటి రాము కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి ఎన్నుకోవడం జరిగింది. భూపాలపల్లి బ్రాంచి ఏరియా ఉపాధ్యక్షులుగా కట్ట ప్రసాద్, బ్రాంచ్ కార్యదర్శిగా గుర్రాల రాకేష్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా ఎం రాహుల్ నియమించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు సుజేందర్ బ్రాంచ్ కార్యదర్శి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి




**భూపాలపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త** ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీఎన్జీవో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బూరుగు రవి డిమాండ్ చేశారు జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో కార్యాలయంలో సోమవారం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది ఈ సందర్భంగా బూరు రవి మాట్లాడుతూ 2023 నుండి ఉద్యోగులకు రావాల్సిన పిఆర్సి వెంటనే అమలు చేయాలని పెండింగ్ పేరిట నిలిపివేసిన బిల్స్ సరెండర్ లీవ్స్ మెడికల్ బిల్స్ జిపిఎఫ్ పెండింగ్ బిల్స్ పంచాయతీ కార్యదర్శులకు రావాల్సిన బిల్లులను తక్షణమే విడుదల చేయాలన్నారు సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను అమలు చేయాలని కోరారు ఈహెచ్ఎస్ ని ఉద్యోగులకు తొందరగా అమలు చేసే విధంగా కేంద్ర సంఘం ద్వారా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించాలని సమావేశం తీర్మానం చేసింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దశరథ రామారావు కేంద్ర సంఘం కార్యదర్శి జ్ఞానేశ్వర్ సింగ్ అసోసియేట్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి కోశాధికారి అన్వర్ వైస్ ప్రెసిడెంట్ మురళీధర్ రెడ్డి భార్గవ్ శ్రీదేవి మాళవిక సాంబశివరావు రమణ కుమార్ రఘు తదితరులు పాల్గొన్నారు

## నేడు కాళేశ్వరంకు దేవాదాయ కమీషనర్ రాక

**మహాదేవపూర్, నవంబర్ 10, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి దర్శనానికి జెన్కో సిఎండి, దేవాదాయ శాఖ ఇంచార్జ్ కమీషనర్ హరీష్ నేడు రానున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటనలో భాగంగా కాళేశ్వరంకు విచ్చేసి స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకుంటారని సమాచారం. కాగా ఆలయ సిబ్బంది ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలుస్తోంది.

# జయశంకర్ వార్త

## వీసీకే ఉమ్మడి జిల్లాల ఇన్‌ఛార్జ్‌గా శనిగరపు మహేష్

**చిట్యాల, నవంబర్ 10 ప్రభాతవార్త :**



వీసీకే పార్టీ వరంగల్ ఉమ్మడి జిల్లాల యూత్ విభాగం ఇన్ ఛార్జ్ గా మండల కేంద్రానికి చెందిన శనిగరపు మహేష్ ను నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలకర శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు సోమవారం నియామక పత్రాన్ని అందించారు. విద్యారంగ సమస్యల పరిష్కారం, యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం మహేష్ చేస్తున్న సేవలను గుర్తించి ఆయన ను యూత్ విభాగం ఉమ్మడి జిల్లా ఇన్చార్జిగా నియమించడం జరిగిందని పేర్కొన్నారు. తన సేవలను గుర్తించి యూత్ విభాగం ఉమ్మడి వరంగల్ ల ఇన్ ఛార్జ్ గా నియమించిన రాష్ట్ర కమిటీకి మహేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## బాలికలు ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలి

భూపాలపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతంలో విద్యను అభ్యసిస్తున్న బాలికలు ఉత్తమ క్రీడాకారులుగా ఎదగడం కోసం జిల్లా స్థాయిలో అస్మిత లీగ్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూతల సమ్మయ్య అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో సోమవారం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, చలో ఇండియా ఆధ్వర్యంలో సంయుక్తంగా జిల్లాస్థాయి అస్మిత లీక్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా క్రీడల అధికారి రఘు, ఎస్సై రవళి రెడ్డి హాజరై జిల్లా స్థాయి పోటీలను ప్రారంభించారు. అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూతల సమ్మయ్య ఉపాధ్యక్షులు పర్స శ్రీనివాస్, అథ్లెటిక్ ఫెడరేషన్ పరిశీలకులు, విద్యాసాగర్ నాగరాజు, సంయుక్త కార్యదర్శి కొత్తపల్లి సారంగపాణి, సాంబమూర్తి, ప్రసాద్, అసోసియేషన్ సభ్యులు విజయలక్ష్మి పూర్ణిమ పిఈటిలు వీరన్న, శ్రీదేవి, శ్రీవిద్య, రాజబాబు, రవికుమార్, కోమలు రఘువీర్, లక్ష్మణ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళకు ఎంపికైన ఇద్దరూ మోడల్ స్కూల్ విద్యార్థులు.

..అభినందించిన ప్రిన్సిపాల్.




చిట్యాల, నవంబర్ 10 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్, కళాశాల కు చెందిన కందికొండ శ్రీ దివ్య, నాగరెడ్డి విక్రమ్ లు జాబ్ మేళకు ఎంపికయ్యారు. ఈ మేరకు ప్రిన్సిపల్ మేకల రమేష్ ట్రైనర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

# కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

## -వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర మంత్రులు

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం, పత్తి, సోయ తదితర పంటల కొనుగోలు కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావులు అన్నారు. సోమవారం హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిచంగా మహబూబాబాద్ నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. వాతావరణ పరిస్థితులను రైతులకు తెలియజేస్తూ అప్రమత్తంగా ఉంచాలని, కేంద్రాల్లో ప్యాడీ క్లీనర్స్, మ్యాచర్ మిషన్, గన్ని సంచులు, టార్పలిన్‌లు, లారీలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పూర్తి స్థాయిలో అన్ని విభాగాలు సమన్వ యంతో కలసి పనిచేసి ధాన్యం సేకరణ కొనుగోళ్ల విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ జిల్లాలో రైతులకు సంబందించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అధికారులు వెంకటేశ్వర్లు, మధుసూద నరాజు, విజయనిర్మల, ప్రేమ్‌కుమార్, కృష్ణవేణి, జైపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, దేవ, విజయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ధరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరెట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ రాజీవ్ కాలనీకి చెందిన గుర్రం కృష్ణవేణి తాను దివ్యాంగురాలని ఏఎన్ఎం కోర్సు పూర్తిచేసి ఉన్నానని తనకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని కోరారు. దంతాలపల్లి బొడ్లాడ గ్రామానికి చెందిన కొత్తపల్లి మల్లమ్మ తన భూసమస్య పరిష్కరించాలని ధరఖాస్తు చేశారు. పెద్ద వంగర మండలం చిన్న వంగర గ్రామానికి చెందిన ఉమేష్‌రెడ్డి తన గ్రామంలో అర్హత లేకున్నా కొంత మంది పెన్షన్‌లు తీసుకుంటున్నారని వాటిని అరికట్టాలని ధరఖాస్తు చేశారు. మొత్తంగా 84ధరఖాస్తులు రాగా వాటిని పరిష్కార నిమిత్తం సంబందిత శాఖల అధికారులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ ప్రజావాణిలో జిల్లా అధికారులు జెడ్పి సీఈవో పురుషోత్తం, మధుసూదనరాజు, విజయనిర్మల, వెంకటేశ్వర్లు, నర్సింహమూర్తి, మరియన్న, కిరణ్‌కుమార్, వేముల సురేష్, కృష్ణవేణి, సబిత, శ్రీమన్నారాయణరెడ్డి, శ్రీనివాస్, దేశిరాం, విజయ, రజిత, మదన్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**బయ్యారం,నవంబర్10,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లాకోర్టులో ఈ నెల 15న నిర్వహించే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని బయ్యారం ఎస్సై తిరుపతి సూచించారు. సోమవారం ఎస్సై మాట్లాడుతూ క్రిమినల్ కాంపౌండబుల్, సివిల్, ఆస్తి తగాదాలు, కుటుంబపరమైన, వైవాహిక జీవితానికి సంబందించిన రాజీ పడదగిన కేసుల్లో పరిష్కారం లభించే అవకాశం ఉంటుందని ఎస్సై తెలిపారు. ఇరు వర్గాలు రాజీపడడంతో సమస్య పరిష్కారం కావడమే కాకుండా కక్షిదారుల విలువైన సమయం, డబ్బు ఆదా అవుతుందని అన్నారు.

# అందెశ్రీ మరణం రాష్ట్రానికి తీరనిలోటు

## -సూరం సుధాకర్‌రెడ్డి

**బయ్యారం,నవంబర్10,ప్రభాతవార్త:**



ప్రముఖ రచయిత అందెశ్రీ హఠాన్మరణం తెలంగాణ సాహిత్య లోకాన్ని విషాదంలోకి నెట్టిందని ఆయన మృతిపై సూరం సుధాకర్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమం, సాంస్కృతిక పోరాటంలో అందెశ్రీ పోషించిన పాత్ర చిరస్మరణీయం అన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

# 12న జిల్లాస్థాయి యువ కళాకారుల ఎంపిక

**మహబూబాబాద్ టౌన్,నవంబర్10,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లాస్థాయి యువ కళాకారులను ఈ నెల 12న స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలో ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఓలేటి జ్యోతి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ పోటీలో పాల్గొనే వారి వయసు 15నుండి 29లోపు ఉండాలన్నారు. జిల్లాస్థాయిలో ప్రథమస్థానం సాధించిన వారిని రాష్ట్రస్థాయి యువజనోత్స వాలకు పంపడం జరుగుతుందన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వారు జనవరి 10నుండి12వరకు ఢిల్లీలో జరిగే జాతీయ యువజోనత్స వాలకు పంపడం జరుగుతుందని తెలిపారు. జిల్లాస్థాయి యువజన ఉత్స వాల్లో పాల్గొనే వారు జిల్లా క్రీడల కార్యాలయంలో స్వయంగా గాని లేదా వాట్సప్ నెంబర్ 9440630681లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

# అంతర్జాతీయ అకౌంటింగ్ దినోత్సవం

**గార్ల,నవంబర్10,ప్రభాతవార్త:**



మండలంలోని గార్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ డి.రాజు అధ్యక్షతన అకౌంటింగ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ జంటపద్దు విధానం ప్రాముఖ్యత, వినియోగం గురించి వివరించారు. ప్రముఖ గణిత శాస్త్రవేత్త లూకా ఫిసియోలి జంటపద్దును ప్రపంచానికి చాటిచెప్పారన్నారు. 1972నవంబర్10న కాలిఫోర్నియా యూనివర్సిటిలో మొట్టమొదటి సారిగా అంతరాజతీయ దినోత్సవాన్ని నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు నాగూర్, ఎం.రామ్మోహన్ రావు, చార్టీ, సుందరయ్య, వీరన్న, స్వరూపరాణి, ఏ.అనూష, లావణ్య, బోధనేతర సిబ్బంది, విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట

## -శ్రీశ్రీరామ్ నామస్మరణతో మారుమోగిన సీతంపేట



**గార్ల,నవంబర్10,ప్రభాతవార్త:**మండలంలోని సీతంపేట గ్రామంలో సన్నాయి మేళతాళాలు, వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ సోమవారం శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా వేదపండితులు తిరునగిరి యాదగిరి స్వామి, యాగ్నిక బృందం రామాయణం అచ్యుతాచార్యులు, వేద మంత్రాలు ఉచ్చరిస్తూ నిత్యహోమం, పరివార ప్రాయశ్చిత శాంతి, ప్రాణ ప్రతిష్ట హోమాలు, మహాపూర్ణాహుతి యంత్ర ప్రతిష్ట, గర్తన్యాసం, రత్నవ్యాసం నిర్వహించారు. ఉదయం 10.18గంటలకు విగ్రహదాత ఊరుగొండ శ్రీనివాసరావు-విజయశ్రీ దంపతులు, కుటుంబ సభ్యులు జైశ్రీరామ్ నామస్మరణల నడుమ గ్రామంలోని ప్రముఖులతో కలసి శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహ ప్రతి ష్టను ప్రారంభించారు. దీంతోపాటు కుంభాభిషేకం, దిష్టికుంభం, ప్రథమ పూజ, నివేదన నీరాజనం, యాజమాన ఆశీర్వచనం, రుత్విక్ సన్మానాలతో పరిసమాప్తి చేశారు. అనంతరం గ్రామంలో మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని విగ్రహ ప్రతిష్టను తిలకించి అన్నప్రసాదాన్ని స్వీకరించి అభయాం జనేయస్వామి విగ్రహప్రతిష్టను విజయవంతం చేశారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలి

**గార్ల,నవంబర్10,ప్రభాతవార్త:**



రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలని పశు వైద్యాధికారి డాక్టర్ బోడెపూడి కిరణ్‌కుమార్ తెలిపారు. సోమవారం పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేసి అనంతరం ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి వలన పశువులలో జ్వరం, పాల ఉత్పత్తి తగ్గడం, పునరుత్పత్తి సామర్థ్యం తగ్గడం, పనిసామార్థ్యం తగ్గడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. టీకాలు వేయించడం ద్వారా గాలికుంటువ్యాధి రాకుండా నివారించవచ్చని, ఈ టీకాలు సురక్షితమైనవన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి సురేష్‌కుమార్, సిబ్బంది శేఖర్, చందులాల్, సంజీవ్, రవి, నగేష్, రైతులు పాల్గొన్నారు.

# రెడ్యాలలో రాములోరి బ్రహ్మోత్సవాలు

**మహబూబాబాద్ టౌన్,నవంబర్10,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ మండలంలోని రెడ్యాల గ్రామంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ యెడాది సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్స వాలు నిర్వహిస్తున్నట్లు సంవిదాన్ బచావో రాష్ట్ర కమిటీ సభ్యులు, మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఈ బ్రహ్మోత్స వాల్లో మొదటగా ధ్వజారోహణం, ద్వాదశ ఆరాధన, సప్తవరణం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బ్రహ్మోత్స వాలు పంచరాత్ర ఆగమోక్తముగా శ్రీమాన్ కిదాంబి నరసింహదేశికన్ స్వామివారి బృందంచే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కృష్ణకిషోర్ త్రిపాఠి, సురేందర్, సోమయ్య, దేవయ్య, వెంకటయ్య, బొడ్డుపల్లి ఉపేంద్రం తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన

**చిన్నగూడూరు,నవంబర్10,ప్రభాతవార్త:**

మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో జిల్లా మహిళా



సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ మహిశ్వరి మాట్లాడుతూ బాల్యవివాహాల వలన జరిగే అనార్థాలను వివరించారు. అదేవిధంగా హెల్ప్‌లైన్ నెంబర్లు 1098,181, 100,1930 నెంబర్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్.ఓ లలిత, పోలీస్ సిబ్బంది, చైల్డ్‌లైన్ అనిల్, చక్రధర్, కైలాష్ సత్యార్థి, చిల్డ్రన్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ చిత్తారి సోమన్న, అరుణ, సంధ్యారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐద్వా జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

**మహబూబాబాద్‌టౌన్,నవంబర్10,ప్రభాతవార్త:**మహబూబాబాద్ జిల్లాలో ఈ నెల 25నుండి 28వరకు జరుగే 14వ ఐద్వా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా నిర్మాణ బాధ్యులు మాచర్ల భారతి కోరారు. సోమవారం సంబందిత కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు కందనూరి కవిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆల్ ఇండియా మహాసభల గురించి కర్తవ్యాలను తెలిపారు. ఈ సమావేశంలో గాడిపెల్లి ప్రమీల, చాగంటి భాగ్యమ్మ, మమత, దొంతు మమత, ఎల్లమ్మ, నాగమణి, సావిత్రి, ప్రమీల, ఉపేంద్ర, అనిత, నాగమణి, రాధ, భవాని, శోభ, రేణుక, రమాదేవి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించాలని వినతి

*నెల్లికుదురు,నవంబర్ 10,ప్రభాతవార్త*

మండలంలోని వివిధ గ్రామాలలో భూముల సమస్యలు పెండింగ్లో ఉన్నాయని పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహసిల్దారు నరేష్ కు సిపిఎం నెల్లికుదురు మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు వినతి పత్రం



అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండలంలో గతంలో భూభారతిలో పెట్టుకున్న భూ సమస్యలు పెండింగ్లో ఉన్నాయని మరియు వివిధ గ్రామాలలో ప్రభుత్వ భూములు అక్రమనకు గురవు తున్నాయని జిల్లా డివిజన్ మండల రెవెన్యూ అధికారుల కు గతంలో విన్నవించిన పట్టించుకోవడంలో జాప్యం జరిగిందని తక్షణమే రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ భూములకు హద్దులు నిర్వహించి భూములు కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు ప్రభుత్వ భూములలో బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు విన్నవించారు ప్రజలను సమీకరించి ఆందోళన పోరాట నిర్వహిస్తామని డిమాండ్ చేశారు.

## ప్రజాకవి అందెశ్రీ మరణం సమాజానికి తీరనిలోటు

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 10 ప్రభాతవార్త :*

ప్రజాకవి, రచయిత, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కెరటం, స్వరాష్ట్ర గేయ




రచయిత డాక్టర్ అందశ్రీ అకాల మరణం తెలంగాణ సమాజానికి, ప్రజా సాహిత్యోద్యమానికి తీరనిలోటని పిడిఎస్యు. కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి వి.కావ్య, ఉపాధ్యక్షులు పి.అనూష తెలిపారు. సోమవారం పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు డాక్టర్ అందెశ్రీ చిత్రపటానికి పూలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పృథ్వీరాజ్, శ్రీజ, గణేష్, లోకేష్, సాధన, కె.సంగీత అనిల్, చారి, రచన, భార్గవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అందెశ్రీకి ఘన నివాళులర్పించిన యూనివర్శిటీ విద్యార్థులు

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 10 ప్రభాతవార్త :*

తెలంగాణ గానాన్ని తన పాటలతో రచనలతో ప్రపంచవ్యాప్తంగా వినిపించిన గొప్ప కవి అందేశ్రీ అని ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజున యూనివర్సిటీ మొదటిగేటు ముందు విద్యార్థులతో కలిసి రెండునిమిషాల పాటు మౌనం పాటించి ఆయన చిత్రపటానికి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ కార్యదర్శి బిరెడ్డి జస్వంత్,పవన్ కుమార్, రణదీప్, విష్ణు, దేగ రాజేష్, రాకేష్, శ్రీకాంత్, పీటర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కోతల కోసం 'టై' అఫ్..

**-సీసీఐ కేంద్రాలలో ఘరానా మోసం..!**

**-క్వింటాల్కి 6నుండి 12కిలోల పత్తి కోత...**

**-పత్తి రైతులను నిలువునా దోసేస్తున్న సీసీఐ అధికారులు, మిల్లర్ల యజమానులు..**

**-తేమ, నాణ్యత సాకుతో కోతలు..**

**-కాళ్ళ వేళ్ళ పడుతున్న కనికరించడం లేదు...**

**-అధిక వర్షాలతో తగ్గిన దిగుబడులు..**

**-పెట్టుబడులు రాక కుదేలవుతున్న రైతులు..**

*చిట్యాల, నవంబర్ 10, ప్రభాతవార్త*

రైతన్నలు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి ఉత్పత్తులు అమ్ముకోవడంలో తీవ్ర కొర్రీలు పెడుతూ నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. కోతల కోసం సిసిఐ, మిల్లర్ల యజమానులు 'టై' అప్ అయి భారీగా కోతలు విధిస్తూ రైతన్నలను నిలువునా దో సేస్తున్నారని మండిపడుతున్నారు. తేమ, నాణ్యత సాకులతో క్వింటాల్ పత్తిలో 6 నుండి 12 కిలోల పత్తిని కోత విధిస్తున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధిక వర్షాల వల్ల పత్తి పంటలో దిగుబడి రాక పెట్టిన పెట్టుబడులు వచ్చే పరిస్థితులు లేవని రైతులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. సీసీఐ కేంద్రాలలో మద్దతు ధర కల్పిస్తామని, అనేక ఆంక్షలు నేపథ్యంలో కేంద్రానికి తెచ్చిన పత్తిని అనేక కొర్రీలు పెట్టి, విచ్చలవిడిగా




కోతలు విధిస్తున్నట్లు రైతులు బోరు మంటున్నారు. వివరాల్లోకి వెళితే..మండలంలో 16 550 ఎకరాల్లో రైతులు పత్తి సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. జిల్లావ్యాప్తంగా కాటారం, భూపాలపల్లి, చిట్యాల మండలంలో శ్రీ బాలమురుగన్ కాటన్ జిన్నింగ్ ఇండస్ట్రీ, ఆంజనేయ ఆగ్రో ఇండస్ట్రీలు ఉన్నాయి. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 లుగా విభజించి సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. రైతులు తమ పత్తి ఉత్పత్తులను విక్రయించేందుకు పంటలను, వ్యవసాయ శాఖ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలి, అనంతరం కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవాలనే ఆంక్షలు విధించింది. అలాగే తేమశాతం 8 నుండి 12 శాతం లోపే ఉండాలని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆంక్షలు విధించింది. వీటన్నింటిని అధిగమించి, సీసీఐ కేంద్రానికి పత్తిని విక్రయించేందుకు వెళితే తేమ శాతం పేరుతో కోతలు విధిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని విమర్శిస్తున్నారు.మూలిగే నక్కపై తాటి పండు పడిన చందంగా తమ పరిస్థితి గోచరిస్తుందని రైతాంగం వాపోతున్నారు. సీసీఐ కేంద్రాలలో మద్దతు ధర లేకపోగా కోతలు విధించడం సరైంది కాదని రైతులు మండిపడుతున్నారు. వరుసగా కురిసిన వర్షాలు, తుఫానులకు పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దిగుబడులు రాక రైతన్నలు కుదేలయ్యారు. పెట్టిన పెట్టుబడులు రాకపోగా పైగా అప్పుల పాలైనట్లు వాపోతున్నారు. కోతలు తగ్గించాలని కాళ్ళ వేళ్ళ పడినప్పటికీ అధికారులు, మిల్లర్ల కనికరించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. కొ నబోతే కొరవి అమ్మబోతే అడవి అనే చందంగా తమ పరిస్థితి తయారైందని తలలు పట్టుకుంటున్నారు. పత్తి ఉత్పత్తులను రెండు పర్యాయాలు తీయడంతోనే పత్తి పంటలు లూటీ పోయాయని రైతులు చెబుతున్నారు. ఉన్న పంటలు అమ్మేందుకు వెళితే కొనుగోలు కేంద్రాలలో చుక్కలు చూపిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి, కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. సీసీఐ కేంద్రాలలో పత్తి విక్రయాలలో జరుగుతున్న అక్రమ కోతలను అరికట్టి తమకు న్యాయం చేయాలని రైతులు వేడుకుంటున్నారు.






## ఖోఖో పోటీల్లో అక్షర హైస్కూల్ ప్రతిభ

*నర్సింహులపేట నవంబర్10 ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని అక్షర స్కూల్ విద్యార్థులు అండర్ 14,17 కోకో పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయిలో



ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి ప్రవేట్ పాఠశాలల కోకో పోటీలు నిర్వహించగా నర్సింహులపేట గ్రామానికి చెందిన పోలీస్ హోమ్ గార్డ్ నయీమ్ పాష కూతుర్లు సైనాజ్,సన ఇద్దరూ పాల్గొని జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతిని పొందడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి పొందడం పట్ల అక్షర యాజమాన్యం కరస్పాండెంట్ సింగారపు యాకయ్య,వైస్ ప్రిన్సిపాల్ తిరునగిరి శ్రీధర్,పిఈటీలు అనిల్,అరుణ మరియు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## విత్తనాల విక్రయాలకు బిల్లులు ఇవ్వాలి:ఏ ఓ

*నరసింహులపేట నవంబర్10 ప్రభాత వార్త*

రైతులకు విత్తనాలు ఎరువులు విక్రయించేటప్పుడు తప్పనిసరిగా



రసీదులు చెల్లించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ డీలర్లకు ఆదేశించారు సోమవారం రైతు వేదిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు రైతులకు ఎలాంటి ఎరువులు కానీ విత్తనాలు విక్రయించేటప్పుడు సంబంధిత బిల్లులు చెల్లించాలని ప్రభుత్వం నిషేధించిన మందులను విక్రయించిన అధిక ధరలకు విక్రయించిన సంబంధిత డీలర్ల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్రావు

*నరసింహుల పేట నవంబర్ 10 ప్రభాతవార్త*

విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్రావు అన్నారు సోమవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బి వరుణ్ సందేశ్ కొత్తగూడెం జిల్లా ఏడుల్ల బయ్యారంలో ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి అండర్ 17 విభాగంలో వరంగల్ జిల్లా జట్టు నుండి పాల్గొని ప్రతిభ చూపించడం పట్ల విద్యార్థిని పాఠశాల బృందం వారి ఆధ్వర్యంలో అభినందించారు.



# ఘనంగా గోగ్గేలా లక్ష్మయ్య స్మారక సభ

*గంగారం నవంబర్ 10,ప్రభాతవార్త*

గంగారం మండలంలోని కోమట్లగూడెం గ్రామంలో,న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు కామ్రేడ్ పుల్లన్న అధ్యక్షతన జరిగిన కామ్రేడ్ గోగ్గేలా లక్ష్మయ్య స్మారక బహిరంగ సభను ఆదివారం ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా,రైతుకులి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంక్కన్న పాల్గొని,లక్ష్మయ్య స్థూపం పై జెండా ఆవిష్కరణ చేసి తన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి అమరవీరులకు రెండు నిముషాలు మౌనం పాటించారు,ఈ సందర్భంగా మండల వెంక్కన్న మాట్లాడుతూ, ఆదివాసి ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో అమరవీరుల త్యాగాల ఫలితంగానే భూములు సాధించుకొని పేద ప్రజలు ఆత్మగౌరవంతో బతుకుతున్నారని భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆవిర్భవించిందని, దున్నేవానికి భూమి కావాలనే నినాదంతో నిరంతర పోరాటాన్ని కొనసాగిస్తూ లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు సాధించి పెట్టిందని, భూమి సేద్యం చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తూ ఆత్మగౌరవంతో బ్రతుకుతున్నారని,నేటి పాలకులు దేశ సంపద న దళారులుగా మారి బహుళ జాతి కంపెనీలకు దోచిపెడుతున్నారని, ఆ సంపదతో ప్రపంచ కుబేరులుగా మారి రాజకీయ వ్యవస్థని తమ ఆధీనంలో ఉంచుకుంటున్నారనిపేదవారు రోజురోజుకి మరింత పేదవారు గా మారుతుంటే ఆదాని,అంబానీ లాంటి వాళ్ళు దేశాన్ని ఏలుతున్నారని దేశంలో ఉన్న సంపాదను దోపిడీ చేస్తున్న వీరిని ప్రశ్నిస్తున్న వారి పై నిర్బంధం విధిస్తూ, బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో హత్యలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు నెలల పసిపాప అని చూడకుండా చత్తీస్గఢ్ రాష్ట్రంలో పాలకులు దుర్మార్గంగా చంపి వేస్తున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా వేలాది మంది అమరవీరులు తమ వేడి నెత్తురు చిందిస్తే ఈ కొద్దో గొప్పో అవకాశాలు పొందుతున్నారని వారు అన్నారు. గత 45 సంవత్సరాల క్రితమే గంగారం ప్రాంతంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకత్వంలో ప్రజాప్రతినిధులుగా ఎన్నికై అనేక అభివృద్ధికార్యక్రమాలకు ఆనాడే శ్రీకారం చుట్టారు ప్రజలకు నిస్వార్థ సేవలను అందించి పలు అభివృద్ధిని చేశారు అది సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకత్వంలో ప్రజలు సాధించుకున్న విజయాలుగా చెప్పవచ్చు. ఆ క్రమంలో విప్లవోద్యమంలో కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి నుండి మొదలుకొని రామ నర్సయ్య , నీలం రామచంద్రయ్య, జంపాల ప్రసాద్, దొరన్న, ఎల్లన్న, గణేషన్న, పెద్ద బూర్క వెంకటన్న,లింగన్న గొగ్గేల లక్ష్మన్న, ఈసం జనార్దన్, కుంజ ఎర్రన్న, శేషన్న, పడిదల శ్రీను, నారాయణ,లాంటి ఎందరో అమరవీరులు ఈ సమాజ మార్పు కొరకు తమ ప్రాణాలను త్యాగం చేశారని వారు కీర్తించారు. వారి ఆశయ సాధన కోసం తుదికంట పోరాడాలని వారు పిలుపునిచ్చారు. అదే అమరవీరులకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ సంస్మరణ సభలో బండారి ఐలయ్య సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు,బూర్క వెంకటయ్య,శ్రీశైలంలు ప్రసంగించారు, సువర్ణపాక పుల్లక్క మాజీ జెడ్పిటిసి, ఈసం సారయ్య, తాళ్ల కొమురెల్లి,జనగాం కాంతారావు, గొగ్గేల చిన్న లక్ష్మయ్య మాజీసర్పంచ్,గట్టి సురేందర్, సమ్మయ్య,పూర్ణచందర్, రాజు, జామ్లా, లక్ష్మయ్య, వెంకన్న, ఐలబోయిన నరేష్, మహేందర్, అరుణోదయ సాంస్కృతిక సమైక్య డప్పుదళం కళాకారులు తదితరులు పాల్గొన్నారు






## పి ఆర్ టి యు నాయకుల ఆగడాలు

### మండల విద్యా వ్యవస్థ పై ప్రభావం

*కేసముద్రం, నవంబర్ 8, ప్రభాతవా*

మండలంలో కొందరు పి ఆర్ టి యు నాయకుల స్వార్థపూరిత చర్యలు విద్యా వ్యవస్థను కుదేలుచేస్తున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాన పదవుల్లో ఉన్న ఇద్దరు నాయకులు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపాధ్యాయులను, అధికారులను ఒత్తిడికి గురిచేస్తున్నారని విద్యా వర్గాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. సదరు నాయకులు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి పేరును వాడుకుంటూ, అధికారులను, ఉపాధ్యాయులను భయ పెడుతున్నట్లు తెలిసింది. దీని ఫలితంగా మండలంలోని పాఠశాలల్లో క్రమశిక్షణ సడలిపోతూ, విద్యార్థుల బోధనపై ప్రతికూల ప్రభావం పడుతోందని విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కొంతమంది నాయకులు వైట్ కాలర్ వ్యక్తులతో చేతులు కలిపి, విద్యాశాఖ అధికారులకు తప్పు సమాచారాన్ని అందజేస్తూ, వాస్తవాలను వక్రీకరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనివల్ల నిజాయితీగా పనిచేస్తున్న ఉపాధ్యాయులు నిరుత్సాహానికి గురవుతున్నారు. సంఘ నాయకులు మా మాటే తుది నిర్ణయం అన్నట్లుగా ప్రవర్తిస్తూ, ఎంఈఓలు, హెచ్ఎంలను కూడా బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని సమాచారం.విద్యా వ్యవస్థలో రాజకీయ జోక్యాన్ని నివారించాలంటూ విద్యావేత్తలు, తల్లిదండ్రుల సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ వ్యవహారం విద్యార్థుల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతుందంటున్నారు. మండలంలోనిఉప్పరపల్లి పాఠశాలలో పనిచేస్తున్న ఓ ఉపాధ్యాయుడి ప్రవర్తనపై విద్యార్థులు, తల్లిదండ్రులు అధికారులకు పలు ఫిర్యాదులు చేయగాకొంతమంది పిఆర్టియు నాయకులు ఆ ఉపాధ్యాయుడికి మద్దతుగా వ్యవహరించడం వివాదాస్పదం కాగా సంఘ నాయకుల పాత్రపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా ఉపాధ్యాయుడి తీరుపైమండల విద్యాధికారి, జిల్లా విద్యాధికారి విచారణ జరిపి వాస్తవాలు వెలుగులోకి తేవాలని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

*గూడూరు, నవంబరు, 10 ప్రభాతవా*

నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గూడూరు కు చెందిన యువకుడు ఎస్.కె సోహెల్ కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ



నాయకులు సోమవారం పరామర్శించారు. మృతి చెందిన యువకుడు స్థానిక దినపత్రిక విలేఖరి ఎస్కె యాకూబ్ కుమారుడు కాగా సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆయనను కలిసి పరామర్శించారు. సోహెల్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టి వెంకటేశ్వర్లు, డి సి సి కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు బొల్లికొండ మధు, వంటి స్వామిలతో పాటు నాయకులు ఎం డి రసూల్, అగ్రెమ్ వీరస్వామి, రాసమల్ల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం..

*మహాముత్తారం, నవంబర్ 10, ప్రభాతవార్త*

మహాముత్తారం మండలకేంద్రానికి చెందిన తాటి లక్ష్మీ బాయి మృతి చెందగ బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు సోమవారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కలిపించారు. రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ఆదేశాల మేరకు పరామర్శించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సరస్వతి పుష్కరాల ఉత్సవ కమిటీ డైరెక్టర్ ముక్కెర రాజమల్లు గౌడ్, మాజీ ఎంపీటీసీ తాటి లచ్చయ్య గౌడ్, మాజీ ఉప సర్పంచ్ వేముల మధుకర్ గౌడ్, గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాడెం ప్రసాద్, టౌన్ అధ్యక్షులు తాళ్లపెల్లి సుధాకర్ గౌడ్, అధికార ప్రదినిధి మంతెన వెంకటేష్, నాయకులు ముక్కెర రాజయ్య గౌడ్, చీటూరి అశోక్ గౌడ్, మారగోని బాపు గౌడ్( టైలర్), మారపాక రాజేంద్రప్రసాద్, బుర్ర నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న కార్తీకమాస పూజలు

*గూడూరు, నవంబర్ 10, ప్రభాతవార్త*

స్థానిక సనాతన శివాలయంలో పవిత్ర కార్తీక మాసోత్సవ వేడుకలు భక్తుల శివనామ స్మరణ మధ్య నిరంతరం కొనసాగుతున్నాయి. ఈ



క్రమంలో కార్తీక మాస మూడవ సోమవారం రోజు తెల్లవారుజాము నుండి హారతులతోపాటు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి వేళ యధావిధిగా ఆలయ ప్రాంగణంలోని ధ్వజస్తంభం వద్ద భక్తుల శివనామ స్మరణ మధ్య ఆకాశ దీప పూజ నిర్వహించి అనంతరం ధ్వజస్తంభంపై ఆకాశ దీపాన్ని ఆవిష్కరించారు. గర్భగుడిలోని శివలింగం వద్ద భక్తులు దీపాలు వెలిగించి పూజల్లో పాల్గొన్నారు. భజన గీతాలతో శివయ్యను ప్రార్థించారు.

## పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు..

### -కొయ్యూరు ఎస్సై వద్లకొండ నరేష్..

### -ముగ్గురు నిందితుల అరెస్ట్

*మల్హర్‌రావు, నవంబర్ 10, ప్రభాతవార్త*

మల్హర్‌రావు మండలంలోని కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల మల్లంపల్లి గ్రామ శివారు అడవి ప్రాంతం నుండి నాలుగు ట్రాక్టర్ల ద్వారా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తులను పెట్రోలింగ్ వెళ్లిన కొయ్యూరు పోలీసులు చూసి పట్టుకునే ప్రయత్నం చేయగా పల్లపు నాగార్జున, పల్లపు రాజీర్,దారంగుల కృష్ణం రాజు, పల్లపు రాజ్ కుమార్, దారంగుల తిరుపతి, గాదం సిద్దు, ఒర్సు రమేష్, ఒర్సు పవన్ కళ్యాణ్ , దారంగుల సన్నీ, ఎరుకల గణేష్, నాయకపు రాజు, దారంగుల నవీన్, గాదం రాజ్ కుమార్ అనే 13 మంది నిందితులు కొయ్యూరు పోలీసులకు ఎదురు తిరిగి దాడికి ప్రయత్నించి అక్కడి నుండి పారిపోయే ప్రయత్నం చేయగా వారిని వెంబడిస్తూ కొయ్యూరు పోలీసులు వెళ్లగా వారిపై దాడి చేసి నాలుగు ట్రాక్టర్ల ఇసుకతో పారిపోవడానికి ప్రయత్నం చేశారు. మూడు ట్రాక్టర్లు పారిపోగా అడవి ప్రాంతంలో ఒక ట్రాక్టర్ బోల్తా పడి పోలీసులకు చిక్కింది. దీంతో ట్రాక్టర్‌ను విడిచిపెట్టి నిందితులు పారిపోయారు. ఇట్టి సంఘటనపై హెడ్ కానిస్టేబుల్ పి.మల్లన్న, కానిస్టేబుల్ ఎండి. అప్జల్ పాషా, హోంగార్డ్ ఎం.మల్లేష్, టి.చందు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి ఒక ట్రాక్టర్‌ను సీజ్ చేసి, నిందితులలోని




ముగ్గురు నిందితులను అరెస్టు చేసి జైలుకు తరలించడం జరిగిందని కొయ్యూరు ఎస్సై వద్లకొండ నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మహాప్రభో... మాకీ గోస ఇంకెన్నాళ్లూ..!

ఎంపీఓ
ఆగడాలతో జీపీ కార్యదర్శుల
బేజారు
- నెలనెలా పెట్రోల్‌ఖర్చులు ఇవ్వాల్సిందే..!
- మానసికంగా హింస... బూతు పురాణాలు
- ఎంపీఓనుంచి కాపాడాలని డీపీవోకు
గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

*బచ్చన్నపేట, నవంబరు 10*
*ప్రభాతవార్త :*




బచ్చన్నపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆ ఉన్నతాధికారి చెప్పిందే వేదం... నామాటే శాసనం అనేతీరుతోపాటు ప్రతీనెల పెట్రోలు ఖర్చుకు మూడువేల రూపాయలతోపాటు ప్రతీ పనికి నేను ఎంత చెప్పితే అంతా ఇవ్వాల్సిందే... లేదంటే ఏ చిన్న పొరపాటు జరిగినా బూతుపురాణం తప్పదు.... ఇక ఆ ఉన్నతాధికారి ఆగడాలు, వసూళ్లు, వికృతచేష్టలు తట్టుకోలేని మండలంలోని వివిధ గ్రామాలలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు విసిగివేసారి బేజారయ్యారు... మహా ప్రభో.. మాకీ గోస ఇంకెన్నాళ్లూ... అంటూ జిల్లాకేంద్రంలోని జిల్లా కలెక్టర్‌తోపాటు డీపీఓకు ఫిర్యాదు చేసిన సంఘటన సోమవారం గ్రీవెన్స్‌లో నెలకొంది. సంఘటనకు సంబంధించి జీపీ కార్యదర్శులు గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్‌తోపాటు డీపీవోకు ఫిర్యాదు చేసిన వివరాలు ఇలా ఉన్నాయి... బచ్చన్నపేట మండల ఎంపీవో ఎ.వెకంట మల్లికార్జున్ ఇతను ఇన్‌చార్జి ఎంపీడీవోగా ఒక సంవత్సరంపాటు విధులు నిర్వర్తించారన్నారు. ఐతే పంచాయతీ కార్యదర్శులను మానసికంగా హింసిస్తున్నారని, ఎవరైనా పంచాయతీ కార్యదర్శి అవసర నిమిత్తం సెలవు మంజూరుకు దరఖాస్తు చేస్తే సెలవురోజుకు సంబంధించిన సాలరీ వారికి ఇవ్వాలని డిమాండ్ చేయడం, అలాగే గ్రామపంచాయతీ పర్యవేక్షణ నిమిత్తం వచ్చినప్పుడు కార్యదర్శి వద్దనుంచి పెట్రోల్ ఖర్చుల నిమిత్తం డబ్బులు డిమాండ్ చేయడం తోపాటు తన కారుడ్రైవర్ అయిన ఎండి.అజీమ్‌కు, ఎంపీడీవో ఫోన్‌కు ఫోన్‌పే ద్వారా చెల్లించుకున్నారని ఆరోపించారు. జీపీలో చేసిన పనుల నిమిత్తం, చెక్ జారీచేసే క్రమంలో సంతకం కోసం కొంతమొత్తం చెల్లించాలని డిమాండ్ చేసేవారని, సర్వీసు సంబంధించి, ఇవేకాకుండా అనేకమార్లు డబ్బులు డిమాండ్‌చేసి వసూలు చేశాడని ఫిర్యాదు ద్వారా పేర్కొన్నారు. అంతేకాకుండా తమకు వచ్చే జీతంలోనుంచి ప్రతీనెలా కనీసం మూడువేలు ఇస్తున్నామని, అదేవిధంగా ప్రస్తుతం గ్రామపంచాయతీలో కూడా ఖర్చుచేయాల్సి వస్తుందని, దీంతో మా కుటుంబాలను పోషించుకోలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తంచేసినా ఏమాత్రంకూడా దయ జాలీ లేకుండా అదేవిధంగా ప్రవరిస్తున్నారని కార్యదర్శులు తెలిపారు. కాగా, మండల పంచాయతీ అధికారి పర్యవేక్షణలో నిస్సహాయులుగా, స్వేచ్ఛను కోల్పోయి పనిచేస్తున్నామని, మాకు ఎంపీఓ నుంచి కాపాడాలని ఈసందర్భంగా జిల్లా ఉన్నతాధికారులను వారు వేడుకున్నారు.

## ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిష్కరించండి

**.. కలెక్టర్ స్నేహ శబరీష్‌ప్రజావాణి కార్యక్రమానికి 158 అర్జీలు**
*ప్రభాతవార్త సుబేదారి :*

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిలకు అర్జీలను అందజేశారు. ప్రజలు వినతి పత్రాలను అందజేస్తూ సమస్యలను కలెక్టర్ కు తెలియజేయగా ఓపిగ్గా విన్నారు. వెంటనే సంబంధిత అధికారులను ప్రజలు అందించిన వినతులపై పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా



జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలు పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, హౌసింగ్, ఇతర శాఖలకు సంబంధించి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు 158 అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, డి ఆర్ డి ఓ మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, సిపిఓ సత్యనారాయణరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ గానాన్ని ప్రపంచవ్యాప్తంగా వినిపించిన గొప్ప కవి అందే శ్రీ

*ప్రభాతవార్త సుబేదారి:*

తెలంగాణ గానాన్ని తన పాటలతో రచనలతో ప్రపంచవ్యాప్తంగా వినిపించిన గొప్ప కవి అందే శ్రీ గారు అని ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజున యూనివర్సిటీ మొదటి గేటు ముందు విద్యార్థులతో కలిసి రెండు నిమిషాల పాటు మౌనం పాటించి ఆయన చిత్రపటానికి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ జయ జయహే తెలంగాణ గీతం రచించిన అందే శ్రీ గారు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడం జరిగిందన్నారు అందే శ్రీ గారు కాకతీయ యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టర్ రేటు పొందడం జరిగిందన్నారు అందే శ్రీ గారు రచించిన పాటలు కవితలు రచనలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందడం జరిగిందన్నారు తెలంగాణ ఉద్యమంలో గానీ నేటి కాలంలో గానీ అందరూ కూడా వారి యొక్క రచనలు చదివే వారన్నారు ఈ సమయంలో ఆయన మరణించడం చాలా బాధాకరమన్నారు నేటితరం యువత విద్యార్థులు అందే శ్రీ గారి యొక్క ఆలోచన విధానాలతో పోరాట స్ఫూర్తిని నింపుకొని ముందు నడవాలని ఈ సందర్భంగా వారు విద్యార్థులకు యువతకు పిలిపించారు ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ కార్యదర్శి బిరెడ్డి జస్వంత్ పవన్ కుమార్ రణదీప్ విష్ణు దేగ రాజేష్ రాకేష్ శ్రీకాంత్ పీటర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కాజీపేట శ్వేతార్కగణపతి స్వామి ఆశీస్సులు పొందిన సీఎం,రేవంత్ రెడ్డి

*నవంబర్ 10 కాజిపేట్ మండల్ (ప్రభాత వార్త)*



ఎన్టీఆర్ స్టేడియం, హైదరాబాద్. కోటి దీపోత్సవం వేడుక లో కాజీపేట శ్వేతార్కగణపతి స్వామి ఆశీస్సులు పొందిన తెలంగాణ ముఖ్యమంత్రి,ఎనుముల.రేవంత్ రెడ్డి ని స్వామి వారి శేష వస్త్రం,ప్రసాదం,చిత్రపటంతో సత్కరించిన ఆలయ వైదిక నిర్వాహకులు అయినవోలు.రాధాకృష్ణశర్మ సిద్ధాంతి, వారు మాట్లాడుతు,ప్రముఖ వ్యక్తులను ఆలయ అధికారులు ఇలా గౌరవిస్తారు.ప్రసాదం, చిత్రపటం ఇది దేవతామూర్తుల ఆశీర్వాదంగా భావిస్తారు.శేష వస్త్రాలు ఇది కూడా ఒక గౌరవ సంకేతం, ఆలయ సంప్రదాయంలో భాగం అనీ ఆలయ వైదిక నిర్వాహకులు అయినవోలు.రాధాకృష్ణశర్మ సిద్ధాంతి,అన్నారు

## నీటిపారుదల గణాంక సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**
*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



చిన్న నీటిపారుదల గణాంక వివరాలసర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్‌లో 7వ చిన్ననీటి పారుదల గణాంక నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చిన్న నీటిపారుదల కింద వచ్చే సహజ, మానవ నిర్మిత బోరుబావులు చెరువులు, కుంటలు, కాలువలు తదితర వివరాలన్నింటిని పకడ్బందీగా సేకరించాలన్నారు. ఈ సర్వేనిర్వహణ కొరకు గ్రామీణ స్థాయిలో జిపిఓలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎఈవోలు, పంచాయతీ కార్యదర్శులను ఎన్యుమరేటర్లుగా నియమించాలన్నారు. వివరాల నమోదుకు సంబంధించి నిర్దేశించిన అప్లికేషన్ గురించి సర్వే అధికారులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించాలని వివరించారు.చిన్న నీటిపారుదల వివరాలన్నింటినీ ఖచ్చితత్వంతో నమోదు చేయాలని తహశీల్దార్లకు ఆదేశాలు జారీచేశారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ బెన్షలోమ్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి చిన కోట్యానాయక్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాస సందర్భంగా పంచారామాలకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు

*నవంబర్ 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:కార్తీక మాస సందర్భంగా ప్రసిద్ధ పంచారామాలకు భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఆదేశాల ప్రకారం ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు నడుపుతున్నట్లు వరంగల్ 2 డిపో మేనేజర్ యం.రవిచందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. తేదీ 15 11 2025 శనివారం సాయంత్రం 6 గంటలకు హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి 16 11 2025 ఆదివారం ఉదయం నుండి అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట తదితర పంచారామ పుణ్యక్షేత్రాల దర్శనాల అనంతరం తిరిగి బయలుదేరి సోమవారం ఉదయం 7 గంటలకు హనుమకొండ చేరుకుంటుందని వరంగల్ 2 డిపో మేనేజర్ యం. రవిచందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున ఈ అవకాశాన్ని ప్రజలు, కార్తీక మాస ఉపవాస భక్తులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సూపర్ లగ్జరీ బస్సులో పెద్దలకు కేవలం 2300, పిల్లలకు 1400గా టికెట్ నిర్ణయించినట్లు తెలియజేశారు. టికెట్స్ కావలసిన వాళ్లు ఆర్టీసీ సి ఆర్ సి శ్రీధర్ సెల్ నెంబర్ 98668 32734 సంప్రదించవలసిందిగా డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## టీఎన్జీవోస్ యూనియన్ స్థలాన్ని కాపాడండి

**ఆకుల రాజేందర్**
*ప్రభాతవార్త సుబేదారి:*

టీఎన్జీవోస్ కాలనీ వంద ఫీట్ల రోడ్ లోని వెంకటేశ్వర్ల గుడి ఎదురుగా గల టీఎన్జీవోస్ యూనియన్ కు సంబంధించిన కమ్యూనిటీ హాల్ స్థలాన్ని కొంతమంది కబ్జా చేయుటకు ప్రయత్నాలు చేస్తున్నారని అట్టివారి నుండి స్థలాన్ని కాపాడుటకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ హన్మకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరిష్ ఐఏఎస్ గారికి హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ గారి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్, కేంద్ర సంఘం నేతలు రాము నాయక్, జిల్లా నేతలు బింగి సురేష్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పశబరిమల యాత్ర బస్ బుకింగ్

కోరుట్ల, ప్రభాతవార్త :



టీజీఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ టేకుల నరేష్ అయ్యప్ప గురుస్వామి బృందం తో కలిసి అయ్యప్ప శబరిమల యాత్ర బస్సును బుకింగ్ చేసుకున్నారు. కోరుట్ల డిపో మేనేజర్ గురుస్వామి, బృందమును గత సంవత్సరం శబరిమల యాత్ర వివరాలను అడిగినప్పుడు... వారు టీ.జి.ఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో వారి సేవలు చాలా అద్భుతమని డ్రైవర్లు కూడా చాలా మెరుగైన వారిని, మంచి నాణ్యమైన బస్సు ను అందిస్తారని.. శబరిమల యాత్ర బస్సు చాలా సౌకర్యంగా సుఖ వంతంగా ఉందని ఎటువంటి ఆటంకాలు లేకుండా క్షేమంగా వెళ్లి లాభంగా తిరిగి వచ్చామని అందుకే ఈ సంవత్సరం కూడా టీజీఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో బస్సు ను శబరిమల యాత్రకు బుక్ చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ... టీజీఎస్ఆర్టిసి 30 మంది ప్రయాణికులు ఉంటే పుణ్యక్షేత్రాల సందర్శనకు, పెళ్లిళ్లకు, విహారయాత్రలకు బస్ లను వారి వద్దకే పంపిస్తామని కావున అద్దెకు బస్ లను తీసుకోవాలని, శబరిమల యాత్రలకు కూడా బస్ లను బుక్ చేసుకోవాలని బుక్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టేకుల నరేష్ గురు స్వామి,ప్రకాష్ స్వామి, నవీన్ స్వామి, పూర్ణచందర్ స్వాములు, ఆఫీస్ సూపరెంటెంట్ గంగారం, అకౌంట్స్ డిప్యూటీ సూపరెంటెంట్ బాబు, ట్రాఫిక్ సూపరెంటెంట్ లక్ష్మయ్య, సెక్యూరిటీ హెడ్ గార్డ్ సాగర్, బస్ పాస్ రమేష్, మెకానిక్ పండిత్ లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రికి కొడుకుగా నిలిచిన కూతురు

భీమారం, ప్రభాతవార్త :



సంప్రదాయాలను పక్కన పెట్టి, తండ్రిపై తనకున్న అపారమైన ప్రేమను చాటుతూ 19 ఏళ్ల కూతురు ఆరుషి స్వయంగా కన్నతండ్రికి తలకొరివి పెట్టింది. ఈ హృదయవిదారక ఘట్టం భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో జరిగింది. ఆమె ధైర్యాన్ని, తండ్రి పట్ల ఆమె చూపిన బాధ్యతను చూసి గ్రామస్తులు, అధికారులు సైతం కన్నీరుమున్నీరన్నారు. భీమారం మండల కేంద్రంలో విద్యుత్ శాఖలో లైన్మెన్గా విధులు నిర్వహిస్తున్న మన్నెగూడెం గ్రామానికి చెందిన పిస్క ధనుంజయ్ ఆదివారం రోజున గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించారు. ఆయన ఆకస్మిక మృతితో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ధనుంజయ్కు ఇద్దరూ ఆడపిల్లలే కావడంతో, పితృకర్మల్లో ముఖ్యమైన తలకొరివి ఎవరు పెట్టాలనే సంశయం గ్రామస్తుల్లో కలిగింది. సాధారణంగా మగపిల్లలు మాత్రమే తలకొరివి పెట్టడం సంప్రదాయం. అయితే, ఆ సమయంలో ధనుంజయ్ పెద్ద కూతురు ఆరుషి ధైర్యంగా ముందుకు వచ్చి "మా నాన్నకు తలకొరివి నేనే పెడతాను!" అంటూ ఆరుషి ప్రకటించిన తీరు అందరి మనసులను కదిలించింది. దుఃఖాన్ని దిగమింగుకుని, తండ్రి చితికి ఆమె స్వయంగా నిప్పంటించి, తలకొరివి పెట్టింది. ఈ దృశ్యం అక్కడ ఉన్న ప్రతి ఒక్కరి చేత కంటతడి పెట్టించింది. కూతురైనా కొడుకులా నిలిచి, తండ్రికి చివరి గౌరవాన్ని అందించిన ఆరుషిపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ధనుంజయ్ అంత్యక్రియలకు గ్రామస్తులతో పాటు, విద్యుత్ శాఖ అధికారులు అధిక సంఖ్యలో హాజరై నివాళులు అర్పించారు.

# తిప్పర్తిలోధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలన

తాసిల్దార్ ఆర్ రామకృష్ణ

**తిప్పర్తి నవంబర్ 10 ప్రభాత వార్త** తిప్పర్తి సబ్ మార్కెట్ యార్డులో పిఎసిఎస్ ధాన్యం కొలువలు కేంద్రాన్ని సోమవారం పరిశీలించారు . గత వారం రోజులుగా ధాన్యం కొనుగోలు కేంద్రం పిఎసిఎస్ నిర్వాహకులు బస్తాకు40 కిలోల 700 ప్రభుత్వ నిబంధనలు ఉండగా వాటిని ధిక్కరిస్తూ 41 కిల 200 పైగా పెడుతున్నారని రైతులు ఆరోపిస్తుండడంతో. రైతుల వివరాలు తాసిల్దార్ రామకృష్ణ అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ నిబంధనల ప్రకారమే కొనుగోలు కేంద్రాలు నడపాలని రైతులకు ఎలాంటి ఆటంకం జరగకుండా చూడాలని పిఎసిఎస్ నిర్వాహకులకు హెచ్చరించారు

# టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా రమేష్

కాటారం, నవంబర్ 10, ప్రభాతవార్త



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టిడబ్ల్యూజెఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా సీనియర్ జర్నలిస్ట్ గాదె రమేష్(విజయ క్రాంతి) ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు ఎర్రం సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటేశ్వర్లు, జాతీయ కౌన్సిల్ సభ్యులు కొలుగూరి సంజీవరావు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమిస్తూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్న రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఆధ్యాత్మికతతో పులకించిన కాళేశ్వర క్షేత్రం..

-కార్తీక మాసం 3వ సోమవారంతో భక్తుల ప్రత్యేక పూజలు
-ప్రత్యేకంగా నిలిచిన మహిళా భక్తుల లక్ష వత్తుల కార్యక్రమం
-ఆలయంలో ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన
-పూజా, లడ్డు ప్రసాదాలపై ఆలయ ఆదాయం రూ.4,37,800/-

*మహదేవపూర్, నవంబర్ 10, ప్రభాతవార్త*




జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక మాసం మూడవ సోమవారంను పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముందుగా త్రివేణి సంఘమ గోదావరి నది వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించుకొని గోదావరి మాతకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారిని భక్తజనులు క్యూలైన్లో నిలుచుని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం శుభానంద దేవి పార్వతి అమ్మవారి ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు లక్షవత్తులను వెలిగించారు. సోమవారం భక్తుల రద్దీ అధికంగా ఉండడం వలన దేవాలయం ద్వారబంధనం చేపట్టలేదు. కార్తీక సోమవారం సందర్భంగా దేవాలయంలో కూచిపూడి నృత్యాలు ప్రదర్శించడంతో చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆలయం



ఆవరణలో భక్తుల కోసం గట్టు ఆర్యాహి కృష్ణ(కీ.శే. రాము శర్మ) పాల వితరణ చేశారు. కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా పూజా టికెట్లు, లడ్డు ప్రసాదాలపై ఆలయ ఆదాయం రూ.4,37,800/- ఆదాయం వచ్చినట్లు ఆలయ సిబ్బంది తెలిపారు.

# ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం

కాటారం, నవంబర్ 10, ప్రభాతవార్త



కాటారం మండలంలోని దంతలపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్న నరివెద్ది సత్యనారాయణకు బెస్ట్ టీచర్గా అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా తోటి ఉపాధ్యాయ సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

# జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలో ద్వితీయ బహుతి సాధించిన సాయి ప్రదీప్తిక

-విద్యార్థినిని అభినందించిన ఉపాధ్యాయ బృందం

మహదేవపూర్, నవంబర్ 10, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో టీ-సాట్ నెట్వర్క్, తెలంగాణ గెజిటెడ్ హెడ్ మాస్టర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలో మహదేవపూర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని సాగర్ల సాయి ప్రదీప్తిక జిల్లా స్థాయిలో రెండవ బహుమతి పొందడం జరిగిందని తెలిపారు. దీనికి గైడ్ టీచర్గా మడక మధు వ్యవహారించారు. రెండవ బహుమతి పొందిన సాయి ప్రదీప్తికను ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డితో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# అందెశ్రీ మరణం సాహితి రంగానికి తీరని లోటు..

-టియూఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్

*మల్హర్‌రావు, నవంబర్ 10, ప్రభాతవార్త*



అందెశ్రీ ఆకస్మిక మరణం తెలంగాణ రాష్ట్ర సాయితీ రంగానికి తీరని లోటని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం (టియూఎఫ్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్ అన్నారు. సోమవారం అందెశ్రీ మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసి నివాళులర్పించారు.తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణకు రూపశిల్పి, ప్రముఖ కవి, సినీ గేయ రచయిత అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి పూడ్చలేనిదని జన జాతరలో మన గీతం జయకేతనమై ఎగరాలి అంటు అందెశ్రీ తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని తన పాటలతో ఉధృతం చేసి రాష్ట్ర సాధనలో ఆయన పోషించిన పాత్ర మరువలేనిదని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ వారి ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు.

# ఘనంగా కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్ జన్మదిన వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంత రాజం ఆధ్వర్యంలో కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించి ఘనంగా నిర్వ హించారు.. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షులు ముక్కెర రాజేష్,చిట్యాల సందీప్ ,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నాగరాజు,, పాల్గొన్నారు..